ANDHRA JYOTI, VIJAYAWADA, Regd. No. HVJ 37

**** Telephones : 74212 · 74343

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

దినపత్రిక	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
	రు.పై.	రు.పై.
1 నెలకు	9-40	10-00
3 నెలలకు	28-20	30-00
6 నెలలకు	56-40	60-00
12 నెలలకు	112-80	120-00

వచిత్ర వార పత్రిక	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
	రు.పై	రు.పై
3 నెలలకు	9-75	10-40
6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	39-00	41-60

ఆంధ్రజ్యోతి

123576

సంపుటి 18 సంచిక 80 | విజయవాడ, సెప్టెంబర్ 20 1977 మంగళవారం | 6 పేజీలు 30 పైసలు

ఒకే కాన్పులో ఆర్గురు పిల్లలు

లేడెన్ (హాలెండ్), సెప్టెంబరు 19— హాలెండ్‌లో మొదటి పర్యాయం 28 సంవత్సరాల డచ్చి స్త్రీకి నిన్న యిక్కడ ఒకేకాన్పులో ఆరుగురు పిల్లలు పుట్టినట్టు లేడెన్ విశ్వవిద్యాలయం ఆస్పత్రి ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆ పిల్లలలో నలుగురు ఆడపిల్లలు, యిద్దరు మొగపిల్లలు వారంతా ఆరోగ్యంగా వున్నట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

హైదరాబాద్‌లో మిత్రులతో చర్చల తర్వాత శ్రీ చెన్నారెడ్డి రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం

"ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 19— ఉత్తర ప్రదేశ్ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన డాక్టర్ ఎం. చెన్నారెడ్డి జనతా పార్టీలో చేరవచ్చు.

ఆయన నేటి ఉదయం లక్నో నుంచి ఇక్కడికు వచ్చిన తర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ, రాజకీయాలలో తన భవిష్యత్తు కార్యక్రమం గురించి ఇంకా ఎట్టి నిర్ణయానికి రాలేదని చెప్పారు.

తన భవిష్యత్తు కార్యక్రమం గురించి తన మిత్రులతో, ఇతరులతో చర్చించి నిర్ణయం గైకొనగలనని ఆయన పేర్కొన్నారు.

గత మూడు సంవత్సరాలుగా దేశంలో చరిత్రాత్మక పరిణామాలు సంభవించాయని డాక్టరు రెడ్డి చెబుతూ, "ఆ పరిణామాలను చూచకుండా ఎవరూ కళ్ళు మూసుకొనజాలరు" అని అన్నారు.

తాను ఏదీ పట్టించుకొనకుండా మిన్నకుండజాలనని, అది తన బలహీనత అని అందువల్ల రాజకీయాలలో చేరాలని భావిస్తున్నానని ఆయన అన్నారు.

"రాజకీయాల విషయంలో నా నిర్ణయం వ్యక్తిగత నిర్ణయం కాబోదు. అది సమష్టి నిర్ణయం కాగలదు. అక్టోబర్ 3వ తేదీన నేను లక్నోనుంచి తిరిగి వచ్చిన తరువాత మిత్రులుఎలానిర్ణయిస్తేఅలాచేస్తాను. సమాజానికి నా వల్ల ఉపయోగింపుంటే నా సేవలను ఉపయోగించుకొనవలసినది నా మిత్రులే, నేను లోగడ చాలాసార్లు హైదరాబాద్ వచ్చినప్పుడు కొన్ని వేలమందిని కలిశాను. రాజకీయాలలో చేరవలసిందిగా వలవురు నన్ను అభ్యర్థించారు" అని ఆయన చెప్పారు.

తాను ఇప్పటికే చాలా పదవులు నిర్వహించానని, అందువల్ల పదవులపట్ల తనకేమి ఆసక్తి లేదనికూడా ఆయన అన్నారు.

గవర్నర్ పదవికి తన రాజీనామా చాలా మందికి ఆశ్చర్యాన్ని కలిగించవచ్చునని, చాలామందికి ఇష్టం వుండవచ్చు, లేకపోవచ్చునని కూడా ఆయన అన్నారు.

నిన్న లక్నోలో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి తాను కలసినప్పుడు గవర్నర్ పదవికి రాజీనామా చేయాలని ఆలోచించి నిర్ణయించుకున్నారా? అని ప్రశ్నించారని, "బాగా ఆలోచించి నిర్ణయం గైకొన్నాను" అని సమాధానం చెప్పానని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

తాను కొంతకాలం క్రితం కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకొన్నానని. అప్పుడు తాము చాలా అంశాల గురించి చర్చించామని ఆయన అన్నారు. అయితే, ఆయనతో జరిపిన చర్చల వివరాలను డాక్టర్ రెడ్డి వెల్లడించలేదు.

ఇటీవలి కాలంలో తాను శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొనలేదుకాని, ఎన్నికలలో ఆమె ఓటమి తర్వాత ఆమెను ఒకసారి కలుసుకున్నానని ఆయన వెల్లడించారు.

డాక్టర్ చెన్నారెడ్డితో చర్చలు జరపడానికి వలవురు ఆయన ఇంటివద్ద వేచి వున్నారు.

విమానాశ్రయంలో డాక్టర్ చెన్నారెడ్డికి వందలాదిమంది అభిమానులు స్వాగతం చెప్పారు.

పీకింగ్‌లో విదేశీయునికి కత్తిపోట్లు

పీకింగ్, సెప్టెంబరు 19—నటి సైఫెనీ పవర్‌తో కలసి "స్వర్గ కాంతి" స్క్రీన్‌లో నడుస్తున్న తన అమెరికా మిత్రుని చైనీయుడు కత్తితో గతరాత్రి పొడిచినట్టు ప్రస్తుతం చైనాలో వర్కటిస్తున్న సినీ నటుడు విలియమ్ హోల్డెన్ తెలియజేశారు.

కత్తిపోట్లకు గురైన వ్యక్తి రీచర్డు తల్మాడ్జే అని 33 సంవత్సరాలవయస్సుగలఅతనున్యూయార్క్‌కు చెందినవాడని హోల్డెన్ చెప్పారు. అతనిని రాజధాని ఆస్పత్రిలో చేర్చారు. అతని పరిస్థితి మెరుగుగానే వుందని అయితే. పరిశీలన కోసం ఆస్పత్రిలో వుంచినట్టు అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

పీకింగ్‌లో విదేశీయులపై దాడులు జరగడం వినలేదు.

తాల్మాడ్జేపై దాడి ఎందుకు జరిగిందో తెలియరాలేదు. దాడి చేసిన వ్యక్తిని చైనీసు పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నట్టు అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

ఆ సంఘటన అంత "తీవ్రమైన [illegible] శ్రీ హోల్డెన్ వర్ణించారు.

శ్రీ హోల్డెన్, కుమారి పవర్స్ నిన్నరాత్రి కాస్మాస్ జట్టు, చైనీస్ నేషనల్ జట్టుమధ్య జరిగిన ఫుట్‌బాల్ పోటీలను తిలకించారు.

మంటల్ని చేరవేసిన నీరు

బెంగుళూరు, సెప్టెంబరు 19— నీరు మంటల్ని తీసుకెళ్ళడం మీరు ఎక్కడైనా విన్నారా? కాని, నిన్న సాయంత్రం ఇక్కడ అటువంటి సంఘటన జరిగి అయిదు గుడిసెలు పూర్తిగా దగ్ధమైపోయాయి.

డిప్యూటీ కమిషనర్ శ్రీ కార్తికేయన్ ఆ విషయం తెలియజేశారు.

జాళి మిల్లులకు సంబంధించిన వేస్టును తీసుకెళ్తున్న ద్రయివేజ్ నిన్న సాయంత్రం భారీ వర్షం పడడంవల్ల. నిండి పైగా ప్రవహించడం ప్రారంభించింది. ఆ విధంగా ప్రవహిస్తున్న నీరు, వల్లప్ప ప్రాంతమైన నాగమ్మనగర్‌లో ప్రవేశించిన తరువాత వెంట తెచ్చిన మంటలకు అయిదు గుడిసెలు దగ్ధమయ్యాయి. పోలీసులు వచ్చి మంటలు ఆర్పేసరికే ఆ అయిదు గుడిసెలు తగులబడి పోయాయి.

ప్రవహిస్తున్న నీటిలో నిప్పున్న సిగరెట్టును పడవేయడం వల్ల. మండే పదార్థం ఆ నీటిలో వున్నందున, ఆ మంటలు బయలుదేరినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

ప్రాజెక్టుల నిర్మాణంవల్ల నష్టపడే వారికి తక్షణ పరిహారం చెల్లింపు : ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19— ప్రాజెక్టుల నిర్మాణం కోసం సేకరించిన భూములకు వెంటనే నష్టపరిహారం చెల్లించి. నిటి ముంపువల్ల నష్టపోయిన వారికి పునరావాసం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తెలియజేశారు.

కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయినా కూడా రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా అధికారులు అనవసర జాప్యం చేస్తున్నారని అంటూ, ప్రభుత్వానికి విధుల కొరత లేదని, వెంటనే అధికారులు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి సూచించారు.

భూసేకరణ తత్సంబంధ వ్యవహారాలలో శీఘ్ర ఇవ్వడానికి రెవిన్యూ డివిజనల్ అధికారులకు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లకు ఇక్కడ ఏర్పాటుచేసిన 12 రోజుల పునశ్చరణ తరగతులకు ముఖ్యమంత్రి నేటి ఉదయం ప్రారంభోత్సవంచేస్తూ ఈ విషయం తెలిపారు.

రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి అధ్యక్షత వహించారు.

రెవిన్యూ అధికారులు ప్రజలతో సన్నిహితంగా మెలిగి, వారిని రోజు ఆఫీసుల చుట్టూ తిప్పకుండా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు కొంతమంది డిప్యూటీ కలెక్టర్లు ప్రజలతో సక్రమంగా వ్యవహరించలేదని పిర్యాదులు వస్తున్నాయని, వారి పనితీరులో మార్పు రావాలంటూ, "ఐ. ఎ. ఎస్. చదివాం, మేము గొప్పవారం" అనుకుంటే అది వారి పొరపాటే అవుతుందని శ్రీ వెంగళరావు అన్నారు. డిప్యూటీ కలెక్టర్లకు కూడా ఇటువంటి పునశ్చరణ తరగతులు అవసరమని ఆయన సూచించారు.

అధికారులు ప్రజలతో వ్యవహరిస్తున్న తీరుపై ప్రభుత్వం పరువుప్రతిష్ఠలు ఆధారపడివుంటాయి కాబట్టి, వారు ప్రజలపట్ల సౌహార్దభావంతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి కోరారు మారుతున్న పరిస్థితులను బట్టి డిప్యూటీ కలెక్టర్ల విధులలోకూడా మార్పులు వచ్చాయని ఆయన అన్నారు.

శ్రీ నరసారెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో, ప్రజాప్రతినిధుల పిర్యాదులు న్యాయమైనవని తోచినప్పుడు రెవిన్యూ అధికారులు జాప్యంచేయకుండా వాటిని పరిష్కరించాలని కోరారు. డిప్యూటీ కలెక్టరు స్థాయినుంచి ఏ విధమైనా శీఘ్రంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

తొలుత పాలనా నిర్వహణసంస్థ ప్రత్యేకాధికారి శ్రీ వి. నారాయణరావు స్వాగతం చెబుతూ, ప్రప్రథమంగా ఆర్. డి. ఓ. లకు ఇటువంటి పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు.

పాలనా నిర్వహణ సంస్థ స్వంత భవన నిర్మాణానికి ప్రభుత్వం సహాయపడాలని ఆయన విజ్ఞప్తిచేశారు

పాలనా నిర్వహణాధికారి శ్రీ కె. ఎల్. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

చెట్టు కూలిపడి కుటుంబంలోని ఆర్గురి దుర్మరణం

మద్రాసు సెప్టెంబరు 19 — ఇక్కడికు సుమారు 90 కిలోమీటర్ల దూరంలో వున్న తిరువన్నూరు సమీపంలోని పెరియపాలెం వద్ద పెనుగాలికి ఒక్క చెట్టు కూలి యింటిపై పడడం వల్ల కుటుంబంలోని ఆరుగురు సభ్యులు నిన్న ఉదయం మరణించారు అందులో ఇద్దరు పిల్లలు, వారి వయస్సు ఒకరికి అయిదు సంవత్సరాలు. రెండవ పిల్లవాని వయస్సు పది సంవత్సరాలు.

ఈ దుర్ఘటనలో మరి 15 మంది గాయపడినట్టు పోలీసులు తెలియజేశారు అందులో ఏడుగురిని ఇక్కడి ఆస్పత్రిలో చేర్చారు. మిగిలిన వారికి ప్రథమ చికిత్స చేసి పంపించారు.

విశాఖ పోర్టర్ హార్బర్ నిర్మాణంలో ప్రైవేటు సంస్థకు అదనపు చెల్లింపులు

పార్లమెంటరీ కమిటీకి జనతాపార్టీ ఫిర్యాదు

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 19—విశాఖ పోర్టర్ హార్బర్ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టిన "కాంటినెంటల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి" కేంద్రంలోని పూర్వపు కాంగ్రెస్ ప్రభుత్వం పదికోట్ల రూపాయలు చెల్లించిందని, ఇది తొలుత కంట్రాక్టుకు నిర్ణయించిన మొత్తంకన్న ఎక్కువని జనతాపార్టీ విశాఖపట్నం జిల్లా శాఖ ఆరోపించింది.

ప్రభుత్వరంగ సంస్థల పని తీరుతెన్నులను సమీక్షించే నిమిత్తం ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ నిన్న ఇక్కడికు వచ్చిన సందర్భంగా జనతా పార్టీ ఒక విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ, పైన తెలిపిన కంట్రాక్టర్ల కంపెనీతో శ్రీ జి.ఎస్. థిల్లాన్ వంటి పెద్ద కాంగ్రెస్ నాయకులు, పూర్వపు ప్రభుత్వంలోని మంత్రులకు సంబంధం వున్నాయని పేర్కొంది.

పోర్టర్ హార్బర్ ప్రారంభోత్సవం సందర్భంగా నాణ్యత కలిగిన, పూర్తి శక్తిగల యంత్ర పరికరాలను "కాంటినెంటల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ" అమర్చలేదని జనతా పార్టీ ఆరోపించింది. ప్రాజెక్టు ప్రణాళికలోని లోపాన్ని పోర్టుట్రస్టు, లోహాలు, ఖనిజాల వాణిజ్య సంస్థ, అందుకు సంబంధించిన ఇతర సంస్థలు పరిశీలించాయని, ఫలితంగా పోర్టుట్రస్టుమూడవడంపర్, అదనంగా లోడింగ్ యంత్రాలు సేకరించడానికి తాజాగా ప్రతిపాదనలు చేయవలసివచ్చిందని కూడా వినతి పత్రంలో వెల్లడించారు.

లోహాలు, ఖనిజాల వాణిజ్య సంస్థ వ్యవహారాలు

లోహాలు, ఖనిజాల వాణిజ్య సంస్థ గురించి జనతాపార్టీ తన విజ్ఞప్తి పత్రంలో ప్రస్తావిస్తూ, విశాఖపట్నంలోని ఈ సంస్థ ప్రాంతీయ కార్యాలయం గురించి ఢిల్లీలోని కేంద్ర కార్యాలయం తగిన శ్రద్ధచూపలేదని, విశాఖపట్నం ఆఫీసులో జనరల్ మేనేజరు ఉద్యోగం వుండగా, జూనియర్ డివిజనల్ మేనేజరును మాత్రమే నియమించారని, ఈ సంస్థలో ప్రమోషన్ల విషయంలో ఎన్నో అవకతవకలున్నట్టు ఫిర్యాదులు వున్నాయని వివరించారు.

స్థానికులైన చిన్న చిన్న గనుల యజమానులను ప్రోత్సహించడమనేది సంస్థ విధానమైనప్పటికీ, విశాఖపట్నం కార్యాలయంలో దానిని అమలుపరచడంలేదని, కొనుగోలు కంట్రాక్టులు చాలా కొద్దిమంది స్థానిక చిన్నగని యజమానులకు మాత్రమే సంస్థ ఇచ్చిందని, చాలామంది చిన్న గనులవారు భారీగా వున్నారని వినతిపత్రంలో తెలియజేశారు.

చిన్న గనులవారు తమ గనులను అభివృద్ధి చేసుకొనడంకోసం ఆర్థిక సహాయం చేయాలన్న ప్రభుత్వ విధానాన్ని విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం అమలు జరపడంలేదని జనతా పార్టీ ఆరోపించింది. అయితే చిన్న గనుల యజమానులనుంచి కొనుగోలు చేయడంలో మధ్యదళారీలుగా వ్యవహరిస్తున్న సంపన్నులైన మాంగనీస్ సరఫరా దారులకు మాత్రం లోహాలు, ఖనిజాల వాణిజ్య సంస్థ ఆర్థిక సహాయం చేస్తున్నదని విజ్ఞప్తి పత్రంలో విమర్శించారు. ఈమధ్యదళారీలుగనులయజమానులనుంచి తక్కువ ధరీదుకుకొనుగోలు చేసి సరకును ఎక్కువ ధరీదుకు లోహాలు, ఖనిజాల వాణిజ్య సంస్థకు అమ్ముతున్నారని జనతాపార్టీ వెల్లడించింది.

వినతిపత్రంపై జిల్లా జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్.ఎస్.ఎన్. రెడ్డి, కోశాధికారి శ్రీ కె.ఎస్. రాజు, శాసనమండలి సభ్యుడు శ్రీ పి. వి. చలపతిరావులు సంతకాలు చేశారు.

వణుకూరులో దౌర్జన్యాలు

విజయవాడ, సెప్టెంబరు 19— ఇక్కడకు సమీపంలో వణుకూరు గ్రామంలో రోడ్డును విస్తృతం చేయాలన్న ఉద్దేశంతో [illegible] యువకులు ఇటీవల రోడ్డు ప్రక్కనగల ఇళ్ళను పడగొట్టినట్టు, తమకు అడ్డంవచ్చినవారిని కొట్టినట్టు కంకిపాడు పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు అందినది.

ఈ దౌర్జన్యం జరిగి ఇప్పటికి సుమారు నారంరోజులైనా ఇంతవరకు పోలీసులు నిందితులను అరెస్టు చేయలేదు. వాళ్ళు వరారీలో వున్నట్టు వారు చెబుతున్నారు.

కంకిపాడు పోలీసు స్టేషను 54 గ్రామాలను చూడవలసివుండగా, నిబ్బంది మాత్రం ఒక సబ్‌ఇన్‌స్పెక్టరు, పది మంది కాన్‌స్టేబుల్సు మాత్రమే వున్నారని పోలీసువర్గాలు చెబుతున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి కంకిపాడు ఒక చిన్న పట్టణంలా పెరుగుతున్నా, ఆ పోలీసు స్టేషన్‌లో 50 సంవత్సరాల క్రితంవున్న నిబ్బందిసంఖ్యలో మాత్రం మార్పులేదు. అందువల్ల ఏ ఫిర్యాదునైనా వెంటనే దర్యాప్తు చేయడానికి వీలుకలగడం లేదని కూడా పోలీసులు అంటున్నారు.

వణుకూరు గ్రామాన్ని సందర్శించిన విజయవాడ పట్టణ జనతా పార్టీ కన్వీనరు శ్రీ చింతలపల్లి అచ్చయ్య గత ఆదివారంనాడు ఇండ్లను పడగొట్టడంలో దురుసుగా ప్రవర్తించిన కొంత మంది యువకుల చర్యలను ఖండించారు.

ధరలపై ప్రభుత్వానికి ఇప్పుడు పూర్తి అదుపు వున్నదని ప్రధాని శ్రీ మొరార్జీ ప్రకటించారు—వార్త

"జాతీయ కార్యవర్గం నుంచి నందినీ సత్పతిని తొలగించాలి"

26 మంది జనతా పార్టీ ఎం.పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—జనతా పార్టీ జాతీయ కార్యవర్గం నుంచి శ్రీమతి నందినీ సత్పతిని తక్షణం తొలగించాలని వివిధ రాష్ట్రాలకు చెందిన 26 మంది జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు పార్టీ అధ్యక్షులకి విజ్ఞప్తిచేశారు. వారు నే డిక్కడ సంయుక్తంగాచేసిన ప్రకటనలో ఆ విజ్ఞప్తిచేశారు.

అంతేకాకుండా, ఆమెపై వచ్చిన కేసుల విషయంలో చట్టరీత్యా చర్య తీసుకొనకుండా అరికట్టడానికి ఎలాంటి పని చేయకూడదని, ఆ విధంగా చేస్తే, ఉన్నత స్థానంలో వున్న వారికి, శక్తివంతులకు నేరాల నుంచి రక్షణకల్పిస్తున్నారన్నభావం ప్రజల మనస్సులలో ఏర్పడవచ్చునని వారు తెలియజేశారు.

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి నందినీసత్పతిపై కొత్త కేసు

కటక్, సెప్టెంబర్ 19— ఆయుధాల చట్టంలోని 25వ సెక్షన్ క్రింద, ప్రేలుడు వస్తువుల చట్టంలోని అయిదవ సెక్షన్‌కింద, ఐ.పి.సి.లోని 379, 411, 34 సెక్షన్ల క్రింద ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతిపైన, ఆమె భర్త శ్రీ దేవేంద్ర సత్పతి పైన వారి కుమారుడు శ్రీ తథాగత సత్పతిపైన పోలీసులు మొన్న కొత్త కేసును కటక్‌లోని చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలుచేశారు.

లోకంతీరు

"పిల్లాడిని సముదాయించలేరు. ఇక రాజకీయాల్లో మీరేం పనికివస్తారు?"

హృదయపూర్వకమైన సమైక్యత కోసం చిత్తశుద్ధితో కృషి: జనతా భాగస్వామ్య పక్షాలకు ప్రధాని విజ్ఞప్తి

లక్నో, సెప్టెంబరు 19— జనతా పార్టీలోని పూర్వపు రాజకీయపక్షాలు హృదయపూర్వకంగా కలిసిపోవడానికి చిత్తశుద్ధితో కృషిచేయాలని, దేశసంక్షేమంకోసం అది అత్యావశ్యకమని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న విజ్ఞప్తి చేశారు.

జనతాపార్టీ విచ్ఛిన్నం అయితే దేశంలో సంక్షోభం ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.

జనతాపార్టీ లెజిస్లేటర్ల సమావేశంచి, ఆ తర్వాత పత్రికా గోష్ఠిలోను శ్రీ మొరార్జీ దేశాయ్ మాట్లాడుతూ, పరిపాలనా వ్యవహారాలలో లెజిస్లేటర్లు జోక్యంచేసుకొనడం పట్ల విచారం వ్యక్తంచేశారు. అటువంటి వారిని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు.

ఎం. పి లు, లెజిస్లేటర్ల ఒత్తిడులను నిర్లక్ష్యంచేసి, పరైన నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వాధికారులకు ఎట్టి హాని జరుగబోదని ఆయన హామీ ఇచ్చారు.

దేశంలో ఏ భాగంలోనైనా హరిజనులపై అత్యాచారం జరుగుతూ ఏ ఒక్క సంఘటన జరిగినా అది అందరికీ లజ్జాకరమేనని ఆయన రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో అన్నారు.

బలహీనవర్గాలపై అత్యాచారాలు జరిపే వారిని గుర్తించేందుకు లెజిస్లేటర్లతో విభిన్న సంఘాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ప్రజల చేతులకు బేడీలు వేసే పద్ధతి పట్ల ఆయన విముఖత తెలుపుతూ, "చట్టాన్ని అమలుపరచిడమే మన లక్ష్యంగా వుండాలిగాని ఏ వ్యక్తిని న్యాయబద్ధపరచరాదు అని ఆయన అన్నారు.

మద్యనిషేధం అమలుపరచాలన్న ప్రభుత్వ విధానాన్ని ఆయన పునరుద్ఘాటిస్తూ పేదల సాంఘిక, ఆర్థిక పురోగతికి ఈ చర్య అవసరమని పేర్కొన్నారు.

మహారాష్ట్రలో భూకంపం

పూనె, సెప్టెంబర్ 19— సతారా, కరాడ్, కోయ్నానగర్, చిప్లన్ ప్రాంతాలతో సహా దక్షిణ మహారాష్ట్రలో నేటి ఉదయం భూమి కంపించింది రాష్ట్రానికి చెందిన అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు కోయ్నా నగర్‌వద్దనే వున్నది నేటి ఉదయం భూకంపంవల్ల నష్ట మేమీ జరగలేదు.

పై ప్రాంతాలలో భూమి కంపించడంతో బాటు పెద్దపెద్ద శబ్దాలుకూడా వచ్చినట్టు సతారానుంచి వచ్చినప్రాథమిక సమాచారం వల్ల తెలుస్తున్నది.

నేటి ఉదయం 5-34 గంటలకు ఒక మారిగాను, 5-46 గంటలకువ్వల్పంగాను ఆ ప్రాంతంలో భూమి కంపించినట్టు బొంబాయిలోని కొలాబా అబ్జర్వేటరీ రికార్డు చేసింది.

రొడీషియా సమస్యపై ఆంగ్లో-అమెరికన్ ప్రతిపాదనలు

విజయం పొందాలని ఇండియా ఆకాంక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19— రొడీషియా సమస్యపై ఇంగ్లండ్, అమెరికా ప్రతిపాదనలు విజయవంతం కావాలని ఇండియా కోరుతున్నదని విదేశాంగమంత్రి శ్రీ ఎ. బి. వాజ్‌పాయి నేడిక్కడ ఉద్ఘాటించారు.

అయితే దీనికోసం ఇయాన్ స్మిత్ తన మొండివైఖరిని విడనాడాలని, దక్షిణాఫ్రికా పరైన మార్గాన్ని అవలంబించాలని శ్రీ వాజ్‌పాయి పేర్కొన్నారు.

ఐక్యరాజ్యసమితిలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించే నిమిత్తం న్యూయార్క్ వెళ్ళేముందు శ్రీ వాజ్‌పాయి విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ పై విధంగా అన్నారు సమితిలో శ్రీ వాజ్‌పాయి తమ ప్రసంగంలో ప్రస్తావించనున్న మూడు ప్రధానమైన సమస్యలలో దక్షిణాఫ్రికా సమస్య ఒకటి.

దక్షిణాఫ్రికాలో మైనారిటీ, వర్ణ వివక్షతతో కూడిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమం సమితి సాధారణ చర్చలలో ప్రధాన సమస్య కాగలదని పేర్కొంటూ, నమీబియాలో వుండే హక్కు దక్షిణాఫ్రికాకులేదని శ్రీ వాజ్‌పాయి ఎక్కాలించారు.

జింబాబ్వే, నమీబియాలలో శాంతియుత పద్ధతులలో స్వాతంత్ర్యం సిద్ధించకపోతే, సాయుధపోరాటాన్ని ఉధృతం చేయడమే వ్రత్యామ్నాయమని ఆయన ప్రకటించారు.

నూతన అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థను, పశ్చిమాసియాలో పరిస్థితుల గురించికూడా శ్రీ వాజ్‌పాయి తమ ప్రసంగంలో ప్రస్తావిస్తారు.

ఇటీవల జరిగిన పారిస్ సమావేశం పూర్తిగా విఫలమైనట్టుకాదని. అలాగే విజయవంతమైనట్టు కాదని శ్రీ వాజ్‌పాయి అన్నారు. వర్తమాన దేశాలలో ప్రజల ప్రాథమిక అవసరాలు తీరేంతవరకు వారి విషయంలో స్వేచ్ఛకు అర్థంలేదని ఆయన అన్నారు. దీనికోసం ఆ దేశాల వైఖరి మారాలని అన్నారు.

అంతర్జాతీయ సమస్యలపై ఇండియా నిర్మాణాత్మకమైన దృక్పథంతో వుండేదని, అది ఇప్పుడు కూడా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ వాజ్‌పాయి అక్టోబరు నాలుగవ తేదీన ఐక్యరాజ్యసమితి సాధారణమండలి సమావేశంలో ప్రసంగిస్తారు. అదేరోజు అమెరికా అధ్యక్షుడు కార్టరీ కూడా ఉపన్యసిస్తారు.

ఫిలిం సెన్సార్ నిబంధనలకు త్వరలో సవరణ: శ్రీ అద్వానీ వెల్లడి

బొంబాయి, సెప్టెంబర్ 19— ఫిలిం సెన్సార్‌షిప్‌కు సంబంధించి 1918 నిబంధనలలో గ్రావ్ చట్టంలోవున్న నిబంధనలను త్వరలో సవరించనున్నట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖలమంత్రి శ్రీ ఎల్. కె. అద్వాని వెల్లడించారు.

"ఫిలిం సెన్సార్‌షిప్"పై ప్రఖ్యాత చిత్రమండలి ఇక్కడ నిన్న ఏర్పాటుచేసిన ఒక సదస్సుకు శ్రీ అద్వాని ప్రారంభోత్సవం చేస్తూ పై విషయం చెప్పారు. చలనచిత్ర రంగంలోని పలువురు ప్రముఖులు, విమర్శకులు సదస్సుకు హాజరయినారు. ప్రముఖ నిర్మాత శ్రీ ఎ. శాంతారామ్ సదస్సుకు అధ్యక్షత వహించారు.

సెన్సార్‌షిప్ బోర్డును త్వరలో పునర్వ్యవస్థీకరించనున్నట్టు కూడా శ్రీ అద్వాని వెల్లడించారు. బోర్డును పునర్వ్యవస్థీకరణ చేపటపుడు, దానికి సభ్యులను ఎన్నిక చేయడంలో తగు జాగ్రత్త వహించడం జరుగుతుందని కూడా శ్రీ అద్వాని పేర్కొన్నారు.

1918 సంవత్సరం ప్రాంతంలో బ్రిటిష్ సెన్సార్‌షిప్ బోర్డు నిబంధనల క్రింద రూపొందించిన సూత్రాలకు, ప్రస్తుత సెన్సార్‌షిప్ నిబంధనలకు తేడా లేదని, అందువల్ల వాటిని సవరించాలని శ్రీఅద్వాని తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

ప్రస్తుత సెన్సార్‌షిప్ నిబంధనలేకనుక ఖచ్చితంగా అమలుజరిపితే చిత్ర నిర్మాణమే జరగదని, లేదా వాటికి సెన్సార్‌బోర్డు ఆమోదం లభించదని శ్రీ అద్వాని చెప్పారు.

ప్రజాస్వామ్య దేశంలో ఫిలిం సెన్సార్‌షిప్ వుండరాన్న వాదనను ఆయన తిరస్కరించారు. అది సెన్సార్‌షిప్ కాదని, వాస్తవానికి చిత్రాల ప్రీ సెన్సార్‌షిప్ వున్నదని శ్రీ అద్వాని తెలిపారు.

అవి, అది ప్రజాస్వామ్య దేశమయినా లేదా కమ్యూనిస్టు దేశమయినా ప్రపంచంలోని అన్ని దేశాలలో చిత్రాలపై సెన్సార్‌షిప్ వున్నదని శ్రీ అద్వాని తెలిపారు.

పశ్చిమాసియా పరిస్థితిపై కర్ట్ వాల్డీమ్ హెచ్చరిక

న్యూయార్క్, సెప్టెంబర్ 19—పశ్చిమాసియా శాంతి చర్చలలో ఈ ఏడాది పురోభివృద్ధి కావరాని పక్షంలో వచ్చే ఏడాది పరిస్థితి మరింత అధ్వాన్నం కాగలదని సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ హెచ్చరించారు.

ఆయన నిన్న ఇక్కడ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పశ్చిమాసియా సమస్యపై మంగళవారంనాడు సమితి జనరల్ అసెంబ్లీలో చర్చ ప్రారంభం కాగలదని, ఆ చర్చ తీవ్రస్థాయిలో వుండగలదని అన్నారు.

ఈ ఏడాది చర్చలలో పురోగతి లేని పక్షంలో రానున్న రెండేళ్ళలో పశ్చిమాసియాలో మరొక యుద్ధం జరుగుతుందని గత జనవరిలో తమరుచేసిన ప్రకటనకు ఇప్పటికీ కట్టుబడి వుంటారా? అని ప్రశ్నించగా వాల్డీమ్ ఈ కింది సమాధానం చెప్పారు.

"నా ప్రకటన తప్పు కావాలన్నదే నా ఆకాంక్ష. అయితే, పరిస్థితిలో ఎట్టి మార్పు లేదని చెప్పాలి. ఈ యేడాది పశ్చిమాసియా చర్చలలో ఎట్టి పురోగతిలేని పక్షంలో వచ్చే ఏడాది పరిస్థితి మరింత అధ్వాన్నమౌతుంది.

"అంత మాత్రాన వెంటనే సైనిక సంఘర్షణ జరుగుతుందని భావించవలసిన అవసరం లేదు. కాని, పరిస్థితి మరింత క్షీణిస్తుంది. అదే తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు."

రైల్వే కార్మికులకు బోనస్ చెల్లించాలని ఇండియన్ రైల్వే లేబర్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎం. కళ్యాణసుందరం 9వ తేదీన పాట్నాలో చెప్పారు.

ఆంధ్రజ్యోతి

వచ్చే గురువారం (22-9-77) సంచిక రెండవ పేజీలో

కొత్త శీర్షిక ప్రారంభం

"చిత్తగించండి!"

రచన: వాకాటి

[ఈ శీర్షిక ప్రతి గురువారం సంచికలో వె

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

శాంతి భద్రతల పరిస్థితి

—కడప జిల్లా ప్రొద్దుటూరు తాలూకాలోని మూడు గ్రామాలలో ఒకే రోజున బోపిడీ; ఒక వ్యక్తి హత్య.

— విజయవాడలోను, పరిసర గ్రామాలలోను దొంగతనాలు.

— హైదరాబాద్‌లో అయిదవ రోజు కూడా దారుణమైన బోపిడీ.

ఇటీవల కొన్ని రోజులుగా వస్తున్న ఈ వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి; రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిని గురించి అనుమానం కలిగిస్తున్నాయి.

దొంగతనాలు అప్పుడప్పుడు జరుగుతూనే వుంటాయి. వాటిని రాష్ట్రంలో ఎక్కడా జరగకుండా పూర్తిగా నిరోధించడం సాధ్యం కాకపోవచ్చు. కాని, ఈ మధ్య వరుసగా హైదరాబాద్‌లో—రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాద్‌లో—జరుగుతున్న బందిపోటు దొంగతనాల తీరుతెన్నులను పరిశీలిస్తే, అవి చెదురుమదురుగా, ఏటో అప్పటికప్పుడు అనుకుని చేసినట్టివి కాదని, పూర్వ నిర్ణీత వ్యూహం ప్రకారం, కట్టుదిట్టంగా జరిగినవని స్పష్టం కాక మానదు.

ఇవి రాష్ట్రంలోని ఏ మారుమూల గ్రామంలోనో జరిగితే, అంతగా ఆశ్చర్యం వుండదు; అంతగా ఆందోళన పడనక్కర లేదు.

రాష్ట్ర రాజధాని నగరంలో—పోలీసు, సైనిక బలగాలు కేంద్రీకరించి వున్న చోట—కొన్ని సందర్భాలలో పోలీసు స్టేషన్‌లకు ఫరాంగు, అంతకంటె తక్కువ దూరంలో—జరగడం మరింతగా ఆశ్చర్యకరం; మరెంతగానో ఆందోళనకరం.

ఇవి ఏటో ఒకరోజునో, రెండు, మూడు చోట్లనో జరిగి ఆగిపోలేదు. ముఖ్యంగా హైదరాబాద్‌లో గత నెలాపది హేనురోజులకుపైగా ఇవి తరచుగా జరుగుతున్నాయి; పథకం ప్రకారం జరుగుతున్నట్టుగా కనిపిస్తున్నాయి.

ఇవి హెచ్చుగా నగరానికి కొంచెం వెలుపల వుండే కాలనీలలో జరగడం గమనార్హం.

కాలనీలవాసులైనా చేతులు ముడుచుకు కూర్చోలేదు; నిస్సహాయులై చూస్తూ వూరుకోవడం లేదు, చాలా కాలనీలలో స్వచ్ఛందమైన గస్తీ దళాలుగా ఏర్పడి, రాత్రిళ్ళు జాగరణ చేస్తున్నారు. పోలీసు కావలాలు కూడా ఏర్పాటు చేసినట్టు చెబుతున్నారు. కొన్ని చోట్ల స్థానిక పౌరులే బందిపోట్లలో ఒకరిద్దరిని పోలీసులకు పట్టివ్వడంలో తోడ్పడ్డం జరిగింది.

ఇంతజరిగినా, ఇటీవల హైదరాబాద్‌లో తరచుగా ఏటో ఒకచోట బందిపోటు దొంగతనాలు జరుగుతూనే వున్నాయి. దొంగలు సాయుధులై రావడం, ఇంటిలోనివారిని బెదరించి, తమ పనిని చక్కబెట్టుకోవడం, ప్రతిఘటించినవారి పని పట్టడం జరుగుతున్నది.

ఈ దొంగతనాలు దాదాపు ఒకే ముఠా జరుపుతున్నట్టు కూడా పోలీసులు అనుమానిస్తున్నట్టు కనిపిస్తున్నది; ఈ ముఠా ఎక్కడిది? వీరు రాష్ట్రంలోనివారేనా? లేక, మరే రాష్ట్రం నుంచి అయినా వచ్చినవారా? లేక, వీరి వెనుక ఏవైనా శక్తుల ప్రోద్బలం కలదా? కనీసం ఈ విషయంలోనైనా మన పోలీసు అధికారులు ఇంతవరకు ఇదమిత్థమైన నిర్ణయానికి వచ్చినట్టు కనిపించదు.

మన పోలీసు శాఖ శక్తివంతమైనదే. ఎన్నో అభేద్యమైన, నిగూఢమైన సంఘటనలను భేదించిన చరిత్ర కలిగినట్టిదే. అయినా, ఇటీవల రాష్ట్రంలో అక్కడక్కడ—ముఖ్యంగా జంటనగరాలలో—జరుగుతున్న ఈ దొంగతనాలకు కారకులైనవారిని అది ఎందుకు పట్టుకొనలేకపోయింది? వారి ఆచూకీని ఎందుకు తెలుసుకొనలేకపోయింది?

అందులోని నిజానిజాలు తెలియకున్నా, ఇటీవల ఆత్యయిక స్థితి సమయంలో జరిగిన అత్యాచారాల సందర్భంలో తమపై జరిగిన తీవ్రమైన ఆరోపణల వల్ల పోలీసు శాఖలో ఒకవిధమైన నిస్పృహ—నిర్లిప్తత—నిర్లక్ష్యభావం—ఏర్పడి వుంటాయన్న ఊహాగానం వినవస్తున్నది.

ఇది నిజం కాదని ఆశించాలి. కారణం—ప్రస్తుతం రాష్ట్రంలో—ముఖ్యంగా హైదరాబాద్‌లో—జరుగుతున్న బందిపోటు దొంగతనాలు మన పోలీసుశాఖకు ఒక సవాల్ వంటివి. ఈ సవాల్‌ను అది గట్టిగా ఎదుర్కొనలేక పోవడం దాని గత చరిత్రకే మచ్చ కాగలదు.

రాజధాని నగరంలో పౌరులు ప్రాణాలను అరచేత పట్టుకుని, ఏ రోజున బందిపోటు దొంగలు ఎవరి ఇంటిపై దాడి చేస్తారో, ఎవరి ఇంటిని తోచుకుంటారో అన్న భీతితో దినదిన గండంగా గడపడం, ప్రతి రోజు కంటికి కునుకు పడకుండా జాగరణ చేయడం ఏ పోలీసు శాఖకైనా గౌరవప్రదం కాదు.

కాగా, జంటనగరాలకు దూరంగా వున్న కాలనీలలో కొత్తగా ఆరు పోలీసు స్టేషన్‌లను నెలకొల్పినట్టు, 'యుద్ధప్రాతిపదిక'పై గస్తీ చర్యలను తీవ్రతరం చేసినట్టు మొన్న ముఖ్యమంత్రి ప్రకటించారు. మంచిదే.

అంతేకాదు—దొంగతనాలు ఇంత విచ్చలవిడిగా జరగడానికిగల కారణాలను ప్రభుత్వం అన్వేషించాలి. శాంతిభద్రతలపరిరక్షణకు బాధ్యత వహించవలసినవారిలో ఎవరైనా అలసత్వం చూపిస్తున్నారని అనుమానం కలిగితే, వారిపై తీవ్రచర్య గైకొనవలసిందే. శాంతి భద్రతల పరిరక్షణ ఏ ప్రభుత్వానికైనా ప్రధాన—ప్రథమ—కర్తవ్యం కదా!

జీవితసత్యాలు

ఒక్క "నేడు" రెండు "మరునాడు" లకు సమానం.

—బెంజమిన్ ఫ్రాంక్లిన్

వేర్వేరు నేలలలో అల్లం పంట పండించే విధానం

మన దేశంలోని ఉష్ణమండల ప్రాంతాలన్నింటిలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు, మద్రాసు, పశ్చిమ బెంగాల్, బీహారు రాష్ట్రాలలో అల్లం సాగు అవుతున్నది. సముద్ర మట్టానికి సమానంగా వున్న ప్రాంతాల నుంచి ఇదు వేల అడుగుల ఎత్తున వున్న ప్రాంతాలలో కూడా దీనిని సాగుచేయవచ్చు. సంవత్సరానికి 50 నుంచి 100 అంగుళాల వర్షపాతం వున్న ప్రాంతాలలో నీరు పెట్టి కూడా సాగుచేయవచ్చు. ఎక్కువ ప్రాంతాలలో కేవలం ఐయిదు ప్రదేశాలలోనే అల్లం సాగు అవుతున్నప్పటికి కొంత నీడ పడే అవకాశం కలుగచేయాలి.

లోతైన నీటిపారుదల సౌకర్యాలు గల, సేంద్రియ పదార్థాలు ఎక్కువగా వున్న గరప నేలలు అల్లం సాగుచేయడానికి ఆదర్శవంతంగా ఉంటాయి. సాగు నీటి సౌకర్యం కల్పించేటప్పుడు ఇసుక నేలలే, తేలిక గరప నేలలలో ముడుగు నీటి పారుదల సౌకర్యాలు బాగా ఉన్నప్పుడు నల్ల రేగడి నేలలలో కూడా అల్లం సాగుచేయవచ్చు. నీరు పెట్టి సాగుచేసే నేలలలో తమలపాకు అరటి, పసుపు, ఉల్లి, వెల్లుల్లి, మిరప, కూరగాయలు, చెరకు, మొక్కజొన్న, రాగి వేరుశనగ పైర్లతో అల్లం మార్పుచేసి పండించవచ్చు.

వర్షాధారంతో పొగయ్యే నేలలలో కిత్రపెండలం, చిలగడదుంప, కంద, మిరప, మెట్టవరితో మార్పిడిచేసి మూడు నాలుగేండ్ల కొకసారి అల్లం సాగుచేయవచ్చు. అల్లం విడిగా కాని, లేక నీడనిచ్చే అరటి, బహువార్షికమైన ఆముదం, గోరుచిక్కుడు, దొండపాదుల నీడతోకాని సాగు చేయవచ్చు. పశ్చిమతీరాన కొబ్బరి, లేతకాపీ, నారింజ, నిమ్మ తోటలలో అదనపు పంటగా అల్లం సాగు చేస్తారు.

ప్రస్తుతం ఒకేరకం సాగు చేస్తున్నప్పటికి దిగుబడిలో, పరిమాణంలో, నీడు మోతాదులో, దుంప రంగులో కేడాలు ఉండడం సహజం మన దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి, విదేశాల నుంచి సేకరించి కేరళ రాష్ట్రంలోని "అంబలవయల్" పరిశోధన కేంద్రంలో పరిశీలించిన 19 రకాలలను బ్రెజిల్ నుంచి తెచ్చిన "రియోదిజనేరియా" అనే రకం దేశవాళీరకంకన్నా రెండునుంచి మూడు రెట్లు ఎక్కువ దిగుబడినిచ్చింది.

క్రితం పంట కోతలు పూర్తయిన తరువాత నేల బాగా లోతుగా పదునుకు వచ్చేవరకు ఐదు లేక ఆరుసార్లు దున్నాలి ఆఖరిసారి దున్నడానికి ముందు ఎకరానికి 30 నుంచి 40 బండ్ల పెంటమట్టి తోలాలి. తరువాత పది అంగుళాల ఎత్తున 12'×6' పొడవు వెడల్పులుగల దీర్ఘచతురస్రాకారంలో కాని, చదరంగా కాని మళ్ళను తయారుచేసి నీరు పెట్టడానికి కావలసిన కాలువలను కూడా ఏర్పాటు చేయాలి వర్షాధారపు పంటకు 15 నుంచి 18 అంగుళాల ఎత్తున 24 అంగుళాల వెడల్పులో కావలసినంత పొడవున మళ్ళు తయారుచేయాలి. ఎకరానికి 15 కేజీలు నత్రజని, 25 కేజీలు భాస్వరికామ్లం, 30 కేజీలు పొటాష్ దుంప నాటడానికి ముందుగానే మళ్ళలో వేసి, నేలలో బాగా కలిసే టట్టు చేయాలి. ఎకరానికి ఐదు నుంచి ఎనిమిది కేజీలు బోరాన్‌కూడ వేయడం లాభదాయకంగా వుంటుంది

పొడి పంటలు

విత్తనం ఎన్నిక

అన్ని విధాల ఆరోగ్యంగా వున్న తల్లి దుంప నుంచి విత్తడానికి దుంపను ఎన్నుకోవాలి. అలా విత్తడానికి ఎన్నుకున్న దుంప ఒకటిరెండు అంగుళాల పొడవుగా, ఒక ఔన్సు బరువుగా వుండి, కనీసం ఒక మొగ్గయినా వుండేటట్టుచూచి అలాంటి దుంప ముక్కలను రెండుఅంగుళాల లోతున ఆరు నుంచి తొమ్మిది అంగుళాలు ఎడం వుండునట్టు, వరుసకు వరుసకు 12 అంగుళాలు ఎడం వుండునట్టు (12' × 6'' నుంచి 9'') (దూరం రెండువైపులా వుండేట్టు) నాటి పైన మట్టికప్పి చేతితో సరిచేయాలి ఎకరానికి 500 నుంచి 800 కేజీలు విత్తనపు దుంపలు కావాలి. ఏప్రిల్, మే, జూన్ నెలలలో నాటాలి. ఏప్రిల్ నెల మొదటి వారంలో ముందుగా నాటడం వలన వర్షమతీర ప్రాంతాలలో 100 శాతం అధిక దిగుబడి వచ్చింది. నీరుపెట్టి సాగుచేసే పంటకు దుంప నాటిన వెంటనే నీరు పెట్టాలి

వర్షాధారంతో సాగు

వర్షాధారంతో సాగయ్యే మళ్ళను వేప ఆకులతో కప్పడంవల్ల సూర్యరశ్మినుంచి, భారీ వర్షాల నుంచి లేత మొక్కలను కాపాడవచ్చు. దరిమిలా ఆ నేలకు సేంద్రియ పదార్థం మరికొంత చేరడానికి అవకాశం వుంది. గోరుచిక్కుడు తోట, కందులు (తుర్) లేక ఆముదం విత్తనాలను సాగు నీటి కొరువగట్ల మీదగాని, మళ్ళ మూలలలోగాని నాటడంవల్లకూడ అల్లపు మొక్కలకు నీడ ఏర్పాటు చేయవచ్చు. దుంప నాటిన పది పన్నెండు రోజులలో మొలకెత్తడం ప్రారంభించి నెలలోజులలోపల పూర్తయిపోతుంది.

మళ్ళలో మూడు, నాలుగుసార్లు చేతితో కలుపు తీయించాలి ఒకటి, రెండుసార్లు కుదుళ్ళచుట్టు మట్టి చేర్చాలి అవసరాన్నిబట్టి నాలుగునుంచి పది రోజుల కొకసారి తొవ్వుతూ నీరు పెట్టాలి. వర్షాధారపు పంటకు చేనులో కలుపు తీసేటప్పుడు, గొప్పు తవ్వేటప్పుడు, మొదళ్ళలో మట్టి చేర్చేటప్పుడు ఆకులను మట్టిలో మదుపు పెట్టి నేలను పదునులో వుంచాలి. అలా చేయడం వలన కలుపు మొక్కలను పెరగనీయకుండా, నేలలోని తేమను పదిలపరచడానికి సాయపడుతుంది.

దుంప నాటిన 9—10 వారాల తరువాత ఎకరానికి 15 కేజీల నత్రజని, 30 కేజీలు పొటాష్ రెండవసారి ఆకును మట్టిలో మదుపు పెట్టడానికి ముందుగా వేసే నీరు పెట్టాలి. మహారాష్ట్రలోవలె ఎకరానికి రెండు లేక మూడు వేల పౌన్లు ఆముదపు పిండిని రెండు, మూడు దఫాలలో వేయాలి. ఆకులు పసుపుపచ్చగా మారి కాండం ఎండిపోయే ముందు నవంబరు, డిసెంబరు నెలలలో కోతలు జరిపించాలి. ఎకరానికి అయిదునుంచి పది వేల పౌన్ల దుంప దిగుబడి వస్తుంది. ఎండబెట్టి నప్పుడు పచ్చి అల్లంలో అయిదవ వంతు మాత్రమే అందే ఒకటినుంచి రెండు వేల పౌన్ల దిగుబడి వస్తుంది.

—శ్రీ గోనా రామారావు,

రాష్ట్రంలో నేరాలు నానాటికి పెరుగుతున్నవా?

మన రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దిగజారిందా అనే ప్రశ్న ఈనాడు అన్ని వర్గాలలో ప్రధాన చర్చనీయాంశమైంది "ఆంధ్రజ్యోతి" విలేకరుల బృందం జరిపిన సర్వేనానుసరించి ఈ విషయమై వివిధ అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి.

దోపిడీలు, దొంగతనాలు జరిగిన దానికంటే పత్రికలలో పెద్ద అక్షరాలతో ప్రచురించడంవల్ల, చాలా భయానక వాతావరణం సృష్టించినట్టయిందని కొందరు ఉన్నత పోలీసు అధికారులు భావిస్తున్నారు అయితే, ఇటీవల నగరం శివారు కాలనీలలో జరిగిన దోపిడీలు తీవ్రమైనవేనని వారు వరిగణిస్తున్నారు. కనుకనే శివారు కాలనీలలో గస్తీవర్యలు తీవ్రతరం చేసినట్టు వారు చెబుతున్నారు.

నక్సలైట్ల విడుదల సమస్య రావడం, బార్డర్ కమిషన్‌ను నియమించడం, పోలీసులపై అయినదానికి, కాని దానికి తీవ్ర విమర్శలు రావడంతో, చాలావరకు పోలీసు వర్గాలలో నిరాశా నిస్పృహలు జనించినట్టు పౌరులు భావిస్తున్నారు. "మన తెందుకులే" అనే పోలీసు ధోరణివల్ల దోపిడీదొంగలు విజృంభించినట్టు అనుకుంటున్నారు.

నక్సలైట్ల సమస్య రాజకీయాలతో ముడిపడి వుండగా, దోపిడీలు దొంగతనాలనేవి శాంతి భద్రతలకు సంబంధించినవి. అయినప్పటికీ, ఒక రంగంలో విమర్శకు గురైన పోలీసులు. అత్యుత్సాహం చూపి దొంగలను పట్టుకొని కీర్తి ఆర్జించాలనే ఆసక్తి చూపడంలేదు దీనికి పోలీసు వారు మరొక కారణం కూడా చెబుతున్నారు

స్థానికంగా వుండే రౌడీలను, దొంగలను, సంఘ వ్యతిరేక శక్తులను పట్టుకొన్నప్పుడు వెంటనే స్థానికి రాజకీయవాదులు ఫోనులు చేయడం, విడుదల చేయాలని ఒత్తిడి చేయడం జరుగుతున్నదట

రాజకీయ నాయకులను అడిగితే చట్ట ప్రకారంచేస్తే మేము కాదన్నామా పట్టుకుపోయి చావబాదండి, కోర్టులో హాజరు పరచకపోవడం మామూలైంది. పేరులేని వారు సహజంగా మమ్మల్ని ఆశ్రయిస్తున్నారు మేము జోక్యం చేసుకోకపోతే ఎలా గంటున్నారు.

రౌడీలను, రాజకీయ నాయకులకు వున్న సంబంధం విషమయంగా తయారైందని పౌరులు, పోలీసులు భావిస్తున్నారు. రౌడీలకు జరిమానా వేస్తే అది చెల్లించి, మళ్ళీ వెళ్ళి ఎవరో ఒకరి జేబు కొట్టేస్తున్నారని పోలీసులు ఫిర్యాదు చేస్తున్నారు.

నగరాలలో, ముఖ్యంగా రాజధానిలో జరిగేవాటికి హెచ్చుప్రచారం రావడం కద్దు. అదే పరిస్థితి రాష్ట్రమంతటా వున్నదని భావించకూడదంటూ ఒక పోలీసు అధికారి అభిప్రాయపడుతున్నారు

పోలీసు వారు ఆత్మస్థయిర్యం కోల్పోరాదు. ఇటీవల ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉద్యోగి చిన దానికి లట్టి పోలీసులలో దిగజారుతత్వం ఉనికోవచ్చని ప్రముఖ పౌరులు భాష్యం చెబుతున్నారు.

దొంగలను పట్టుకోవడంలోను, దోపిడీలను అరికట్టడంలోను ఆధునిక పద్ధతులను అనుసరిస్తే మరిన్ని మెరుగు అవుతుందని శివార్లకాలనీవాసులు చెబుతున్నారు ప్రశాంతంగా కాలం గడువవచ్చునని ఆశిస్తు పనులు అయిన తర్వాత ఇంటికి వస్తే రాత్రంతా జాగారం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వారు వాపోతున్నారు దోపిడీలు జరిగే సమయంలో అప్పుడాకాపోతే ప్రాణభయం వుండదని, ఒక పథకం ప్రకారం దోపిడీ చేస్తున్నారు కనుక, అది గమనించాలని పోలీసు అధికారులు భావిస్తున్నారు చలీచప్పుడు లేకుండా ఏ ప్రక్క ఇంటినుంచో పోలీసులకు ఫోను చేయడమే ఉత్తమ మార్గ మంటున్నారు.

దోపిడీలకు దొంగతనాలకు అస్కారం వుండనుకున్నచోట పిస్తోళ్ళు, తుపాకులు అట్టపెట్టుకోవడానికి పౌరులకు అనుమతి ఇవ్వాలనే అభిప్రాయాన్ని వ్యక్తమైంది. బహుశా ఇది బారీ ఎత్తున సాధ్యం కాకపోవచ్చునని పరిమితంగా లైసెన్సులు ఇచ్చే పద్ధతి ఇప్పటికే అమలులో వున్నదని అధికారులు చెబుతున్నారు

ఏమైనా, రాష్ట్రేతర దోపిడీదారులను పట్టుకోవడంలో పోలీసులు తాత్కాలికంగా విఫలమైనా, కొద్ది రోజులలో పట్టుకోగలరని, కొన్ని ఆచూకీలు లభించాయని అధికారులు చెబుతున్నారు. కాని పౌరులు ఎదురు చూచేది పరిశ్రమలకోసమే కదా

"ఆంధ్రజ్యోతి" సర్వే

జన వాక్యం

జూనియర్ లెక్చరర్లపై అన్యాయాల తొలగింపు

మన రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కాలేజీలను 1969లో ప్రారంభించింది. ఆ రోజునుంచి మొదలయింది జూనియరు లెక్చరర్ల వేతన సమస్య. 1969 నుంచి నేటవరకు వీరిని గురించి పట్టించుకున్న వారు లేరు.

1970 నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్‌లో ఒకటవ, రెండవ తరగతులలో ఉత్తీర్ణులైన కొత్త వారిని జూనియర్ లెక్చరర్లుగా నియమించారు జూనియర్ లెక్చరర్ల విభాగం ఒక మెట్టు ఎక్కువని ప్రభుత్వం భావించింది. కొంతకాలం తరువాత ప్రభుత్వం నియమించిన ప్రసాద్ కమిషన్ నివేదిక చేసిన స్కేలులో జూనియర్ లెక్చరర్లు, డిమాన్‌స్ట్రేటర్లను సమానం చేసి 430 రూపాయల స్కేలును అమలుపరచారు.

జూనియర్ లెక్చరర్లు ఇదివరకు తీసుకొంటున్న మొత్తం వేతనం 482 రూపాయలు కాగా ప్రభుత్వం సవరించిన వేతనం 430 రూపాయలు, వేతన సవరణ పేరుతో రెండు రూపాయలు తగ్గించారు. మొట్ట మొదటిసారిగా జూనియర్ లెక్చరర్లకు జరిగిన అన్యాయం ఇది

1977 ఆగస్టు 28వ తేదీన ట్యూటర్లకు డిమాన్‌స్ట్రేటర్లకు 700—1600 స్కేలుగా ప్రకటితమైంది ఇదివరకు జూనియరు లెక్చరర్లే పైవారికంటె ఎక్కువగా భావించిన ప్రభుత్వమే వీరిస్కేలును 430 రూపాయలలోనే ఉంచడం రెండవ అన్యాయం. ఇది విజంగా గోరుచుట్టు పైన రోకటిపోటు వంటిది

జూనియర్, డిగ్రీ కాలేజీలలోని జూనియర్ లెక్చరర్లు ఒకటే అని, డిగ్రీ కాలేజీలలో పని చేసే వారికి 700—1600 ఇవ్వగలమని జూనియర్ కాలేజీలలో పని చేసేవారికిదాన్నివర్తింపచేయకపోవడంవిదాకరం. వారికి వున్న అర్హతలు జూనియర్ లెక్చరర్లకు వున్నప్పుడు వీరికి 700—16-00 స్కేలు వర్తింప జేయడంలో ఎంతయినా న్యాయం వుంది

ఇప్పటికైనా జూనియర్ లెక్చరర్లపై దృష్టి మరలి టూటర్లు, డిమాన్‌స్టేటర్ల వలె 7_00—1600 స్కేలు జూనియర్ లెక్చరర్లందరికి ఇవ్వాలని కోరుతున్నాను,

ఓలేటి మబూరావు,
పిడుదవోలు

"జూనియర్ లెక్చరర్ల కోరిక న్యాయమైనదే"

డిగ్రీ కళాశాలలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లలో సమాన యోగ్యత కలిగి జూనియర్ కళాశాలలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లకు రు 700—1600 స్కేలును వర్తింపజేయాలనడం న్యాయం. మన పొరుగు రాష్ట్రమైన కర్నాటకలో జూనియర్ కాలేజీలలోని జూనియర్ లెక్చరర్లకు రు 700—1600 స్కేలు ఇవ్వడం జరిగింది మన రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుభూతితో ఈ సమస్యను పరిశీలించడం సమంజసం.

టి. ఎస్, ఆర్. ఆంజనేయులు.
ఏలూరు.

కడపనుంచిబద్వేల్‌మీదుగా విజయవాడకు ఆర్.టి.సి. బస్సు

కడప నుంచి నిర్దవడం, బద్వేలు' ఉదయగిరి, వింజమూరు, కావలి మీదుగా విజయవాడకు ఆర్.టి.సి బస్సులు ఎంతో అవసరం. ఆర్ టి.సి. వారు అన్ని జిల్లాల నుంచి విజయవాడ డిపో వరకు బస్సులు నడుపుతున్నారు, కాని, కడప నుంచి విజయవాడకు బద్వేలు మీదుగా ఆర్.టి.సి బస్సులు చేయలేదు.

నిర్దవడం మొదలు కావలి వరకు విజయవాడ, గుంటూరు వైపు ప్రాంతాలకు వెళ్ళాలంటే కనీసం రెండు, మూడు బస్సులు మారవలసి వస్తుంది ఆర్ టి.సి బస్సులు నడిపే అన్ని రహదారులకంటే కడప నుంచి బద్వేలు మీదుగా కావలి చేరు వరకు వున్న రహదారి ఎంతో బాగున్నది కాబట్టి విజయవాడ ఆర్.టి.సి డిపో మేనేజరు కడప ఆర్. టి. సి. డిపో మేనేజరు దీనికి లగు వర్యలు తీసుకొని కడప నుంచి విజయవాడకు ఆర్. టి. సి. బస్సులు నడపడం ఆర్. టి. సి వారికి లాభదాయకం ప్రయాణీకులకు శ్రేయస్కరం

పోలు ఎరుకలరెడ్డి
బట్టువారిపాలెం
నెల్లూరుజిల్లా

కులాంతర వివాహాలకు ప్రోత్సాహంలో విచక్షణ తగునా?

ఈ మధ్య మన రాష్ట్ర ప్రభుత్వం కులాంతర వివాహాలు చేసుకున్నవారికి ఉద్యోగావకాశాలలో ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు ప్రకటించింది. కాని పెద్దోళ్ళు కులాలు, పెద్దోళ్ళు తెగలవారితో కులాంతర వివాహాలు చేసుకునేవారికి మాత్రమే అది పరిమితం అన్నారు అందువలన పెద్దోళ్ళు కులాలు, తెగలవారితో కులాంతర వివాహం చేసికొనేవారికి ప్రోత్సాహం లభిస్తుందన్న మాట

కాని పెద్దోళ్ళు కులాలు, తెగలవారితో చేసుకున్న వివాహం కులాంతరం అవుతుందా? ఇతర అగ్రవర్ణాలలో కులాంతర వివాహం జరిగితే అది చెల్లదా? వారికి ప్రోత్సాహం అవసరం లేదా? వారుమాత్రం వివాహానంతరం కష్టనష్టాలకు గురిఅవడం లేదా? వారిని కూడ అలాంటి సమయాలలో ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? కులభేదాలు నశించి సాంఘికంగా అందరు ఒకేస్థాయిని చేరాలంటే ప్రభుత్వం ఈ విషయాలన్నింటిని పరిశీలించవలసిన అవసరం ఎంతైనా వుంది

పోలవరపు వెంకట వరప్రసాద్,
కలవపాముల

చిలకలూరిపేటలోని గాంధి పార్కులో నెహ్రూ, నేతాజీ, ప్రకాశంగార్ల విగ్రహాల దుస్థితి

జూరు, చోరులకు ఆవాసమైన పార్కు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిలకలూరిపేట, సెప్టెంబరు 19 — గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో వున్న తొమ్మిది పార్కులలో ఊరు మధ్య కూడలిలో వున్న గాంధి పార్కు పెద్దది, ముఖ్యమైనది.

పుర ప్రముఖులు, పెద్దలు, పిన్నలు, ఉద్యోగులు, విద్యార్థులు పెక్కుమంది రోజు సాయంత్రం పూట ఈ పార్కుకు విశ్రాంతికోసం వాహ్యాళిగా వస్తుంటారు.

లోగడ అది పూల మొక్కలతో, చెట్లతో నేత్రానందకరంగా, ప్రజలకు ఆహ్లాదకరంగా వుండేది అయితే, దానికి ఇప్పుడు గ్రహణం పట్టింది.

మునిసిపాలిటీవారు అక్కడి చెట్లను నరికించివేశారు. పూలమొక్కలుపోయి వాటిస్థానే మురికి గుంటలు అవతరించాయి. తుట్టుప్రక్కల ప్రదేశం మురికి కూపమై దుర్గంధభూయిష్టమైనది.

ఇప్పుడు ఆ పార్కు ఛాయలకు వెడితే అంటువ్యాధులు ప్రబలగలవని పౌరులు భయభ్రాంతులవుతున్నారు.

జూర, చోర చక్రవర్తులకు గాంధి పార్కు నిలయమయినది జేబుదొంగలు, పేకాటరాయుళ్ళు, వీటులు, వ్యభిచారిణులు ఈ పార్కును తమ ఆవాసంగా మార్చుకొన్నారు.

అక్కడి మైదానంలో వందిట్ నెహ్రూ నేతాజిబోస్ ప్రకాశం పంతులు విగ్రహాలు వుండేవి. వాటిని విరగగొట్టి ఈ పార్కులో పారవేశారు.

మునిసిపాలిటీవారు అసుగ్రహించి ఈపార్కునుమరల ప్రజోపయోగకర, విహారకేంద్రంగా, సుందరంగా చేయవలెనని పౌరులు కోరుతున్నారు.

అలాగే, జనసమ్మర్థం బాగా వున్న ముఖ్యమైన వీధులలో పోలీసు శాఖవారు ట్రాఫిక్ కంట్రోల్‌ను పకడ్‌బందీగా అమలుపరచవలసిన అవశ్యకత వున్నది.

రేవానా మరణాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11— రేవానా గ్రామంలో పోలీసులు అల్యాచారాలు జరిపారన్న ఆరోపణ పూర్తిగా అబద్ధమని రేవానా ప్రజలు ఏకాభిప్రాయంతో వున్నారని రక్షణశాఖ మాజీ మంత్రి శ్రీ బన్సీలాల్ రేవానా పంచాయతీపై దర్యాప్తు జరుపుతున్న ఎస్. బి. కపూర్ సంఘానికి చెప్పారు ప్రజలు వెల్లడించిన అభిప్రాయాలతో వ్యక్తిగతంగా తాను సంతృప్తి చెందానని కూడా ఆయన అన్నారు.

భివానీ జిల్లాలోని రేవానా గ్రామంలో పోలీసులు, ఇతర అధికారులు జరిపిన అత్యాచారాలపై దర్యాప్తు జరిపేందుకు హరియానా ప్రభుత్వం ఈ దర్యాప్తు సంఘాన్ని నియమించింది.

అంతరంగిక భద్రతా చట్టంక్రింద భివానీలో పెక్కుమంది న్యాయవాదులను నిర్బంధించడం జరిగిందన్న ఆరోపణనుకూడా శ్రీ బన్సీలాల్ ఖండించారు. వాస్తవానికి రేవానా సంఘటనలో సంబంధమున్నా వారి నెవరినీ నిర్బంధించలేదని ఆయన చెప్పారు.

చిత్రసీమ

అభినేత్రి జయసుధ

"ఇవాళ నటిగా అటు ప్రేక్షకులలోనూ, ఇటు పరిశ్రమలో నాకింతటి గుర్తింపు లభించిందంటే, అందుకు కారణం—నేను ధరించిన పాత్రలు. నన్ను తెర్చిడిదిన దర్శకులు;" అన్నది నవయువ్వన తార, హావభావాల అభినేత్రి కుమారి జయసుధ ఇటీవల "ఆంధ్రజ్యోతి"తో ముచ్చటిస్తూ!

"అయిం—కేరక్టర్ హెల్ప్" తప్పని సరిగా కావాలంటారా? అనడిగాను.

"అవును, సినిమాచూసే ప్రేక్షకులకు జయసుధ

"అమరదీపం"లో కృష్ణంరాజు, జయసుధ

కనిపించకూడదు. ఆ పాత్ర మాత్రమే కనిపించాలి. నిజానికి అలాంటి గొప్ప పాత్రలు బహు అరుదుగా వస్తూంటాయి. ఆ అవకాశం వచ్చినప్పుడు తారలు తమ నటనా శక్తిని రుజువు చేసుకోవలసి వుంటుంది." అన్నది జయసుధ. కేవలం గ్లామర్ మాత్రమే ప్రధానం కాదని, నటిగా నాలుగు కాలాలపాటు నిలబడాలంటే టాలెంట్ కూడా అవసరమని జయసుధ అభిమతం.

ఇవాళ జయసుధ పలు చిత్రాలలో ఎంతో వైవిధ్యం వున్న పాత్రలు ధరిస్తోంది. జయసుధ నటించిన నవలాచిత్రం "ప్రేమలేఖలు" ఇటీవల విడుదల కాగా—"అమరదీపం" చిత్రంకూడా ఈనెల 29 న విడుదల కాబోతున్నది. ఇంకా శోభన్‌బాబు సరసన మర్లపూడి, నాయుడుబావ, డి వి ఎస్. ప్రొడక్షన్స్ చిత్రాలలో, అక్కినేని సరసన "విచిత్ర జీవితం"లో, శ్రీ అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజెస్ మొరటోడు, మరో రెండు చిత్రాలలో జయసుధ చక్కని పాత్రలు పోషిస్తున్నది.

ఎమ్మెస్సైనా షూటింగ్ కాన్సిల్ అయితే - ఇంట్లో రికార్డులు వినడం, లేదా అమెరికన్ కాన్సులేట్ లైబ్రరీలో కూడు పుస్తకాలు చదవడం జయసుధ హోబీలు.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

కొత్తఇంగ్లీషు పుస్తకం

సంఘసేవకులకొక కొత్త సిద్ధాంతం

మానసిక అశాంతికి పెక్కు కారణాలుంటాయి. పరిసరాలు వాటికి ఒక కారణం కావచ్చు—వ్యక్తి మరొక కారణం. ఇలా విశ్లేషిస్తుంటూ పోతే యింకా పెక్కు కారణాలు కనిపిస్తాయి అది శాస్త్రవేత్తలు చేస్తున్న పని. మత ప్రవక్తలు, ప్రబోధకులు కూడా ఈ కృషి చేస్తున్నారు. ఇలా మన సిద్ధాంతాలకు, రాష్ట్రీయ వ్యక్తికి శాస్త్ర పద్ధతానాన్ని జోడించిన ఆధునికులలో స్వామి ప్రజ్ఞానపద ఒకరు.

ఆయన ప్రబోధాలను అర్థం చేసుకొనడానికి "లాక్స్ విత్ స్వామి ప్రజ్ఞానపద" (రచన: ఆర్. శ్రీనివాసన్; వెల: ఆరు రూపాయలు; పేజీలలోని వారికి 1—50 డాలర్లు; ప్రచురణ: భారతీయ విద్యాభవన్, బొంబాయి 400 007)

ఈ 188 పుటల ఇంగ్లీషు పుస్తకంలో రచయిత తన అనుభవాలను సులభంగా అర్థమయ్యే శైలిలో పొందుపరిచారు. చదువుతుంటే ఇదేదో మత సంబంధమయిన పుస్తకమని అనిప

విజయవాడలో ఇంజనీరింగ్ కళాశాలకు అనుమతి

నాగార్జున యూనివర్శిటీ సిండికేట్ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబర్ 18 — విజయవాడ విద్యార్థుల కళాశాలను నడుపుతున్న అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సొసైటికి విజయవాడలో ఇంజనీరింగ్ కళాశాలను ఈ ఏడాదినుంచి ప్రారంభించడానికి నాగార్జున యూనివర్శిటీ అనుమతించింది.

నేటి ఉదయం నాగార్జున నగర్‌లోని యూనివర్శిటీ కార్యాలయంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలయ్య అధ్యక్షతన జరిగిన సిండికేట్ సమావేశంలో విజయవాడలో ఇంజనీరింగ్ కాలేజి ప్రారంభానికి తీర్మానించారు.

గత వారం యూనివర్శిటీ నియమించిన ఒక కమిషన్ విజయవాడవెళ్ళి ఇంజనీరింగ్ కాలేజి ప్రారంభానికి కావాల్సిన స్తోమతను సౌకర్యాలమనరశీలించి నమర్పించిననివేదిక ఆధారంగా సిండికేట్ పైవిధంగా తీర్మానించింది. ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించే ఈ కాలంలో 40నివిల్ ఇంజనీరింగ్ సీట్లు, 40 మెకానికల్ ఇంజనీరింగ్ సీట్లు, 20 ఎలెక్ట్రికల్, అండ్ ఎలెక్ట్రానిక్స్ సీట్లు 20 ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ సీట్లు మొత్తం 120 సీట్లు వుంటాయి. 5 సంవత్సరాల కాలంలో ఇంజనీరింగ్ కళాశాల భవనాల పరికరాల నిమిత్తం 103 లక్షల రూపాయలు ఖర్చుచేయడమే కాకుండా కాలేజి నడపడానికి 18 లక్షల రూపాయలు ఖర్చుచేస్తారు. ఈ సంవత్సరం ప్రస్తుతం ఈ కాలేజిని భవనాలు లేని కారణంగా విద్యార్థ కాలేజీలోనే నడుపుతారు. 1978 ఏప్రిల్ నుంచి నాగార్జున యూనివర్శిటీలోని అన్ని పరీక్షలను యూనివర్శిటీలోనే నిర్వహించాలని సిండికేట్ తీర్మానించింది.

హైదరాబాద్‌లో ఐదవ రోజు కూడా దారుణమైన దోపిడీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 18—నగరంలో వరసగా కొద్దిరోజులుగా మళ్ళీ దోపిడీలు జరిగాయి. నిన్న తెల్లవారు జామున హైదరాబాద్— బెంగుళూరు రహదారిపై బహదూర్‌పురాసమీపంలోవున్న కిషన్‌బాగ్‌లో ఒక ఉద్యోగి శ్రీ సయ్యద్ కుతుబుద్దీన్ కర్ర ఇంటిపై సాయుధులైన బందిపోటు ముఠా దాడిచేసి 40 వేల రూపాయల విలువగల బంగారు నగలను, డబ్బును దోచుకుపోయినట్టు తెలుస్తున్నది.

ముఠాలో ఆరేడుగురు వ్యక్తులున్నట్టు 13 సంవత్సరాల వయసు కలిగిన ఒక కుర్రవాడు కూడా వున్నట్టు ఇంటి యజమాని పోలీసులకు తెలిపారు. దొంగలు ఇంటి ప్రహరి గోడదూకి, వంట ఇంటి కిటికీ చువ్వలు విరిచి ఒకరు లోపలికి ప్రవేశించారని, ఇంటి లోపలికి వచ్చినవాడు తలుపు లోపలివైపున వేసిన గొళ్ళాన్ని బ్రద్దలుకొట్టడంతో బయటివారు లోపలికి జొరబడ్డారని కూడా ఇంటి వ్యక్తులు తెలియచేశారు.

దొంగలు కత్తులు చూపి శ్రీ కృష్ణారెడ్డిని, ఆయన భార్యను, కుమార్తెలను, కుమారుడ్ని భయపెట్టి వంటమీద ఆభరణాలను ఇవ్వమని అడిగారని, ఆ తర్వాత వారు నగలను లాక్కొని, అల్మారా బద్దలు కొట్టి 17 వేల రూపాయల నగలు దోచుకొని పోయినట్టు తెలుస్తున్నది. దొంగలతో జరిగిన పెనుగులాటలో ఇద్దరు శ్రీలు గాయపడినట్టు అధికారులు తెలిపారు.

పోలీసులను సమాచారం తెలియడానికి వీలులేకుండా దొంగలు ఇంట్లోని టెలిఫోను తీగలను కత్తిరిందారట. అరిస్తే చంపుతామని బెదిరించినందువల్ల చుట్టు పక్కల వారికి ఈ గొడవ తెలియలేదు. దొంగలు వెళ్ళిపోయిన తర్వాత చుట్టుప్రక్కలవారు గుమి కూడారు. సమాచారం అందినవెంటనే ఉన్నత పోలీసు అధికారులు పోలీసు జాగిలాలతోసహా దోపిడి జరిగిన ప్రాంతానికి హుటాహుటీగా చేరుకున్నారు.

ఒక నిర్దిష్ట పథకం ప్రకారం జరుగుతున్న ఈబందిపోటు దొంగతనాలు పోలీసులకు సవాలుగా నిలిచాయి. వీటిని అరికట్టి దొంగలను పట్టుకోకపోతే, ఇంకెన్ని అఘాయిత్యాలు జరుగుతాయోనని ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా నగర శివార్లలోని ప్రజలకు దినదినగండంగా వుంది. గత నాలుగు రోజులుగా దోపిడీలు చేస్తున్న ముఠాయే నేడు కూడా చేసినట్టు అధికారులు చెబుతున్నారు.

నగరవరిశోధనశాఖ రెండవ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీ వీరభద్రరావు, బోయిన్‌పల్లి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ షేక్ ఇమామ్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

యుద్ధ స్థాయిలో గస్తీచర్యలు

గత అయిదు రోజుల నుంచి జంటనగరాల ప్రజలను భీతావహం చేస్తున్న దోపిడీలను అరికట్టడానికి నగర పోలీసు శాఖ యుద్ధ స్థాయిలో గస్తీ చర్యలను జరుపుతున్నది. ఇందుకోసం ప్రత్యేక పోలీసు దళాలను నియమించడం జరిగింది. ఉన్నత పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఈ దళాలు పనిచేస్తాయి

దొంగలుగా అనుమానించిన వారిని, కొత్త వారిని గురించి 100 నెంబరుకు టెలిఫోను చేసి చెప్పవలసిందిగా ప్రజలను కోరుతూ ప్రధాన భాషలలో కరపత్రాలను కూడా పంచిపెట్టడం జరిగింది. నేరస్థులను పట్టుకోవడంలో సమాచారం అందజేసిన వారికి పోలీసు శాఖ బహుమతి ఇస్తుంది.

లోక్‌సభ ఉపఎన్నికలలో పోటీకి ఇందిర విముఖత

రాయ్‌బరేలీ, సెప్టెంబరు 18—లోక్‌సభకు జరిగే ఏ ఉపఎన్నికలలోను తాను పోటీ చేయబోనని మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు స్పష్టం చేశారు.

శ్రీమతి గాంధి నేడిక్కడ విలేకరులతో ప్రసంగిస్తూ దేశంలో వివిధ ప్రాంతాల ప్రజల సమస్యలను అవగాహన చేసుకొనటానికి తాను ఇప్పుడు పర్యటనలు జరుపుతున్నానని అన్నారు.

తాను అరెస్టయిలే కాంగ్రెసు పార్టికి లాభం చేకూరుతుంది కాబట్టి అరెస్టుకు గురించి భయపడటంలేదని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

ఒక ప్రశ్నకు ఆమె సమాధానం చెబుతూ కాంగ్రెసులో ముఠా తత్వాలు అతి పరిమితంగా వున్నాయని, నిజంగా కాంగ్రెసు వారు కాని సభ్యులే ఈ ముఠా తత్వాన్ని అమలు జరుపుతున్నారని పేర్కొన్నారు. అయితే జనతా పార్టిలో విడిదాలు సిద్ధాంత పరమైనవని, ఆపార్టికి ఒక వ్యక్తిత్వం లేదని మాజీ ప్రధాని పేర్కొన్నారు.

జనతాపార్టి చేతులలో ప్రజలపై అధికారులు కష్టాలు పడుతున్నట్టు కూడా మాజీ ప్రధాని ఆరోపించారు. అయితే మరొక ప్రశ్నకు ఆమె సమాధానం చెబుతూ దేశం యిప్పుడు కిల్లింగ్ పరిస్థితి నెదుర్కొంటున్నది లేనిదీ అప్పుడే చెప్పజాలమని ఆమె అన్నారు.

ఒక ప్రశ్నకు మాజీ ప్రధాని సమాధానం చెబుతూ ఆర్. ఎస్. ఎస్. పార్లమెంటులో విశ్వాసం కలిగివున్నదని సోషలిజంలో ఆ సంస్థకు నమ్మకం లేదని అన్నారు.

అదృశ్య హస్తం ?

మరొక ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానం చెబుతూ భారత ఉపఖండంలో రాజకీయ మార్పుల వెనుక విదేశీ అదృశ్య హస్తం వున్నదని అనిపిస్తున్నదని, ఈ మార్పులు జరిగిన ధోరణిని చూస్తే అలా అనిపిస్తున్నదని పేర్కొన్నారు.

శ్రీమతి గాంధికి నల్లజెండాల ప్రదర్శన

రాయ్‌బరేలీ, సెప్టెంబర్ 18 — మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి లక్నో నుంచి ఇక్కడకు వస్తుండగా తొలుత తేలిబాఘ్‌లో, తరువాత రాయ్‌బరేలీలో నల్ల జెండాల ప్రదర్శన జరిగింది.

లక్నో శివార్లలోని తేలిబాఘ్‌లో తమ వాహన రాయ్‌బరేలీలో ఎక్కువ సంఖ్యలో ప్రజలు నల్ల జెండాలతో ప్రదర్శన జరిపారు. శ్రీమతి గాంధి ప్రసంగించే బహిరంగ సభను నిర్వహించేయడానికి ఒక వర్గం యత్నించింది. కాగా కాంగ్రెసు నేషనల్ పలంటీర్లు దానికి భంగం కలిగించారు.

ప్రధాని ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18—ప్రధాని శ్రీ మొరార్జిదేశాయ్ లక్నోలో ఒక రోజు పర్యటనను ముగించుకుని నేడు తిరిగి ఢిల్లికి చేరుకున్నారు.

శాసనసభ సమావేశాలన్నింటికి హాజరైన ఏకైక శాసనసభ్యుడు

హైదరాబాద్, సెప్టెంబర్ 19—శాసనసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి 1972 మార్చి 20వ తేదీనుంచి 1977 జులై 28 వరకు జరిగిన రాష్ట్ర శాసనసభ సమావేశాలన్నింటికి హాజరయ్యారు.

శాసనసభ సమావేశాలన్నింటికి హాజరైన ఏకైక శాసనసభ్యుడు ఈయనే

లెజిస్లేటర్ శాఖ కార్యదర్శి తనకి విషయం ఉత్తరం ద్వారా తెలియచేసినట్టు శ్రీ శ్రీనివాసులురెడ్డి ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

మంత్రి డి. మునిస్వామి పర్యటన కార్యక్రమం

విజయవాడ, సెప్టెంబర్ 18— రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి శ్రీ దామోదరం మునిస్వామి ఈ నెల 20వ తేదీ ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుంచి కారులో బయలుదేరి మధ్యాహ్నం 12-30 గంటలకు కర్నూలు చేరుకుంటారు. 21వ తేదీన షటల్ బ్యాడ్‌మింటన్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొనిరాత్రికి హైదరాబాద్ చేరుకుంటారు.

అధ్యాపకులమూకుమ్మడి సెలవు

విజయపురి, సెప్టెంబరు 19— విజయపురి వార్సు జూనియర్ అధ్యాపకులు నిన్న మూకుమ్మడిగా సెలవుపెట్టి హైదరాబాద్‌లో ప్రదర్శనలు నిర్వహించారు.

వర్గతత్వాలకు స్వస్తిచెప్పి సమైక్యతతో రాష్ట్ర కాంగ్రెసువాదుల కృషి: శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్18—రాష్ట్రంలోని కాంగ్రెసువాదు లందరూ సమైక్యంగా తమ కృషిని కొనసాగిస్తారని పార్టి అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, రాష్ట్రంలో వర్గ ప్రాతిపదికపై ఏ పని కూడా జరగదని ఆయన చెప్పారు. ముఖతత్వానికి స్వస్తిచెప్పి, కాంగ్రెసుపార్టిని మరింత పటిష్ఠం చేయడానికి, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీకి అత్యధిక మెజారిటి చేకూర్చడానికి ఐకమత్యంతో కృషి చేయాలని పార్టి అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్బోధించారు.

పత్రికా విలేకరుల సమావేశంలో ఏ. ఐ.సి.సి. అధ్యక్షునితోపాటు ప్రధాన కార్యదర్శి శ్రీ వి.బి. రాజు కూడా ప్రసంగించారు.

అసమ్మతివర్గం మంత్రులతో చర్చలు జరిపిన ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ, అసమ్మత మంత్రివర్గంగా తమని పిలవడం వారికి ఇష్టంలేదని చెప్పారు.

వారిని ఏ పేరుతో పిలవాలి అని విలేకరులు ప్రశ్నించగా, అసమ్మతివర్గం అని కాకుండా వారు ఏ వర్గానికి చెందినవారైతే, ఆ వర్గంపేరుతో పిలవండి అని శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిచ్చారు.

అనేక మంది ప్రముఖ కాంగ్రెసు నాయకులు, మంత్రులు కాంగ్రెసు అధ్యక్షుని బృందాలుగా, విడివిడిగా కలుసుకున్నారు.

రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో పార్టి అధ్యక్షుడు చర్చలు జరుపుతుండగా, పార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు, మంత్రులు శ్రీయుతులు రంగారెడ్డి, చొక్కారావు, ధర్మారెడ్డి, వరకాల శేషావతారం, భట్టం శ్రీరామమూర్తి, లక్ష్మణదాసు, జగన్నాథరావులతో నేటి మధ్యాహ్నం చర్చలు జరిపారు.

పార్టి అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డిని శ్రీ రాజు కలుసుకుని, తన చర్చల వివరాలు వివరించారు.

రాష్ట్రంలోని వివాదాలతో ఏ.ఐ.సి.సి.కి సంబంధం వుంటరాదని శ్రీ రాజు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఏ ఒక్కరికో అనుకూలంగా వుండడం ఎ.ఐ.సి.సి. అభిమతం కాదని, రాష్ట్రంలో పార్టిని పటిష్ఠం చేయడమే ఎ.ఐ.సి.సి. ధ్యేయమని శ్రీ రాజు పేర్కొన్నారు.

పెక్కు ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఏ.ఐ.సి.సి. అధ్యక్షుని పేరును ప్రకటించవలసిందిగా తాను ముఖ్యమంత్రిని కోరినట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. ఏ.ఐ.సి.సి.కి పక్షాన్ని నామినేట్ చేయడానికి ముఖ్యమంత్రికి అధికార మిచ్చారని అని అడుగగా, ముఖ్యమంత్రి, ఏ.ఐ.సి.సి. అధ్యక్షుడు సంప్రతింపులు జరిపిన అనంతరం కొన్ని పేర్లను సిఫారసు చేస్తారని, తరువాత ఏ.ఐ.సి.సి కార్యవర్గం, పక్షాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన అన్ని అంశాలను ఎ.ఐ.సి.సి. పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

ఏ.ఐ.సి.సి. అధ్యక్షుని పేరు ప్రకటించేముందు సంప్రతింపులు జరిపారా అని అడుగగా, రాష్ట్రంలోని వందలాది కాంగ్రెసు నాయకులతో తాను చర్చలు జరిపానని, కొంత మంది మంత్రులు (అసమ్మతివర్గం) తనను కలుసుకుని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారని ఆయన తెలిపారు. సంప్రతింపులు ఒకసారి కాదు, అనేక మార్లు జరిపామని ఆయన ఉద్ఘాటించారు.

నూతన ఏ.సి.సి. అధ్యక్షుని నామినేట్ చేసే సమస్యపై ముఖ్యమంత్రి కాంగ్రెసు అధ్యక్షునితో చర్చలు జరిపారని శ్రీ వి. బి. రాజు తెలియజేశారు.

అఖిలభారత స్థాయిలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల పునర్వ్యవస్థీకరణను చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు.

ఈ విషయంలో నియంతృత్వం సమస్య లేదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి ఎటువంటి సంప్రతింపులు జరిపింది తనకు తెలియదని కాంగ్రెసు అధ్యక్షుడు అంగీకరించారు.

ఈ సందర్భంగా అవగాహన కొరవడినట్టు కనిపిస్తున్నదని, కాగా ఇందుకు సంబంధించిన వ్యక్తులమధ్య ఎటువంటి విభేదాలు లేవని ఆయన స్పష్టంచేశారు. అవగాహన చేసుకోవడానికే కృషి చేయాలి కాని అపార్థానికి కాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

మధ్యలో శ్రీ వి. బి. రాజు జోక్యం కల్పించుకొని, వర్గ ప్రాతిపదికపై ఎటువంటివని జరగదని ఇప్పుడు అంగీకరించడం జరిగిందని, ఈ అవగాహనతో మనం సమైక్యంగా కృషి చేయవలసి వుందని అన్నారు.

పార్టిలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడమే ఎ.ఐ.సి.సి. కోర్కె అని, రాష్ట్రంలోని కొంత మంది మంత్రులు కూడా దీనితో ఏకీభవిస్తున్నట్టు కనిపిస్తున్నదని ఆయన చెప్పారు.

సిద్ధాంతాలపైనే దృష్టినికేంద్రీకరించడం జరుగుతుంది కాని వ్యక్తులపై కాదని శ్రీ రాజుస్పష్టంచేశారు. ప్రజాస్వామ్యసిద్ధాంతాలకు మేము కట్టుబడివుంటామని ఆయన అన్నారు. ఏ.ఐ.సి.సి. కార్యవర్గం, పక్షాల నియామకం విషయంలో విస్తృత ప్రాతిపదికపై చర్చలు జరపగలమని మంత్రులకు (అసమ్మతి వర్గం) హామీ ఇచ్చినట్టు శ్రీ రాజు వెల్లడించారు.

పార్టిలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడమే ఎ.ఐ.సి.సి. ఆశయమైనప్పటికీ, కొన్ని భిన్న పైభరులు కనిపిస్తాయని, కానీ వాటి వెనుక ఎటువంటి ఉద్దేశం వుండదని ఆయన స్పష్టం చేశారు.

తనను కలుసుకున్న మంత్రులు మంత్రివర్గ విస్తరణ గురించి కాని, పోర్ట్‌ఫోలియోల పునర్విభజన గురించికాని చర్చలు జరిపారా అని ప్రశ్నించగా, వారిలో వారు చర్చలు జరుపుకోలేదని శ్రీ రాజు సమాధానమిచ్చారు.

ఈ అంశంపై కొంతమంది విలేకరులు కొన్ని ప్రశ్నలు వేయగా, ఈ విషయాన్ని ఇంకా వివరంగా చర్చించడానికి ఆయన నిరాకరించారు.

ఉమిళంలో "ఎద చిరప్పువై" అనే నవలా రచయిత శ్రీ పి. వి. అఖిలాండమ్‌కు మొన్న న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో జరిగిన ఉత్సవంలో భారతీయ జ్ఞానపీఠ్ అవార్డును ప్రధాని శ్రీ మొరార్జి దేశాయ్ బహూకరించినప్పటి చిత్రం

రాష్ట్ర కాంగ్రెసు సంక్షోభం పరిష్కారానికి హైదరాబాద్ చర్చలతో ప్రతిష్టంభన

శ్రీ బ్రహ్మానందరెడ్డితో సంభాషణలపట్ల అసమ్మతివర్గం అసంతృప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 18—రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడి నియామకం దరిమిలా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో అసమ్మతివర్గం ఏర్పడడంవల్ల ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ జరిపిన చర్చలు ప్రతిష్టంభనతో ముగిసాయి.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని నియామకం విషయంలో కాంగ్రెసు అధ్యక్షుడు ఇచ్చిన వివరణ తమకు సంతృప్తి కలిగించలేదని అసమ్మతివర్గం నాయకులు, రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

నేటి సాయంత్రం ఏడుగంటలకు శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలసిన మంత్రులలో శ్రీ రంగారెడ్డితోపాటు శ్రీయుతులు చొక్కారావు, జగన్నాథరావు, ధర్మారెడ్డి, శేషావతారంకూడా వున్నారు. కాంగ్రెసు అధ్యక్షుని ఆహ్వానంపై తాము ఆయనను కలిసినట్టు మంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడించారు.

నేటి మధ్యాహ్నం ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి.బి. రాజుతో చర్చలు జరిపినప్పుడు, పి.సి.సి. అధ్యక్షుని నియామకం ప్రజాస్వామ్య పద్ధతులలో జరుగలేదని తాము చెప్పినట్టు శ్రీ రంగారెడ్డి తెలిపారు. పి.సి.సి. అధ్యక్షుని నియామకం ప్రజాస్వామ్య పద్ధతులలో జరగలేదన్న విషయంతో శ్రీవి. బి. రాజుఏకీభవించినట్టు ఆయన చెప్పారు.

నేటిరాత్రి ఏడుగంటలకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డితో చర్చలు జరిపిన అనంతరం మంత్రి శ్రీ రంగారెడ్డి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ క్రింది విధంగా వుంది.

"మేము కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకున్నాము. పి. సి. సి. అధ్యక్షుని నియామకం ఏ విధంగా జరిగింది, ఏ పరిస్థితులలో జరిగింది మాకు వివరించడానికి ఆయన ప్రయత్నించారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి రెండు, మూడు వందల మంది కాంగ్రెసు వాదులను పిలిపించి, వారితో చర్చలు జరిపిన అనంతరం పి సి.సి. అధ్యక్షుని నియామకం విషయంలో ఒక నిర్ణయాన్ని గైకొంటామని ఏ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు ఇటీవల గాంధీ భవన్‌లో జరిగిన పి.సి.సి. సమావేశంలో మాకు తెలియజేశారు. కాగా పి.సి.సి. అధ్యక్షుని ఎంపిక చేసిన విధానం కాంగ్రెసు కార్యకర్తలలో కాని, మాలోకాని ఎటువంటి ఆసక్తిని కలిగించలేదు.

పి.సి.సి. అధ్యక్షుని నియామకం విషయంపై ఇదివరకు వచ్చినపుడు పెక్కు సార్లు సంప్రతింపులు జరిపినట్టు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి మాకు తెలియజేశారు.

ఈ అంశం చర్చలలో ప్రస్తావనకు వచ్చింది, లేదని మాకు తెలియదు. కాంగ్రెసు అధ్యక్షుని వర్యటన సంప్రతింపుల కోసమేనన్న అభిప్రాయం మాకు కలగలేదు. కావున మేము సంతృప్తి చెందలేదు. మరొకసారి మా అభిప్రాయాన్ని వారికి తెలియజేశాము.

ఇటువంటి విషయాలు కాంగ్రెసుపార్టికి ఏ విధంగా ఉపకరించలేవని కాంగ్రెసు అధ్యక్షునికి మేము తెలియజేశాము, మా వాదనలోని నిజాలను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు అర్థం చేసుకోగలరని మేము ఆశిస్తున్నాము"

ఆయా వర్గాలు తమ వైఖరిని మార్చుకొనకుండా, వాటికే కట్టుబడి వున్నాయని పేర్కొంటూ, పి.సి.సి అధ్యక్షుని నియామకం విషయంలో ప్రజాస్వామ్యపద్ధతులను అనుసరించాలని తమవర్గం (అసమ్మతి వర్గం) కోరుతున్నదని శ్రీ రంగారెడ్డి తెలియజేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి అవలంబించిన వైఖరి తమకు సంతృప్తి కలిగించలేదని ఆయన చెప్పారు. "రెండు, మూడు రోజులలో మేము మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయిస్తాము" అని శ్రీ రంగారెడ్డి వెల్లడించారు. ఇందుకోసం రెండు రోజుల తర్వాత తాము సమావేశం అవుతామని ఆయన తెలియజేశారు.

తమ్మునిచే అక్క హత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 19— ఇక్కడికి 13 మైళ్ళ దూరంలోగల ఆలకూరపాడు గ్రామంలో ఉప్పలపాటి వెంకట సుబ్బమ్మ (22) అనే ఒక యువతిని, ఆమె తమ్ముడైన గొట్టిముక్కల నాగరాజు గడ్డపలుగుతో పొడిచి హత్యచేసిన ఉదంతం నేడిక్కడ పోలీసువర్గాల ద్వారా తెలిసింది.

మృతురాలైన వెంకట సుబ్బమ్మకు మూడు సంవత్సరాలనాడు కందుకూరు తాలూకా, రాజుపాలెం గ్రామానికి చెందిన రమణరాజు అనే యువకునితో వివాహం జరిగినట్టు, వ్యభిచార వృత్తికి పాల్పడినందుకు తాను కాపురానికి వెళ్ళిన ఒకనెల రోజులకే భర్త విడిచిపెట్టినట్టు తెలుస్తున్నది.

అప్పటి నుంచి ఆమె ఒంగుటూరు పొగాకు కంపెనిలో కూలిచేసుకొంటూ పుట్టింటిలో వుంటున్నట్టు, గత 15వ తేదీన ఒంగుటూరులోని ఒక వడుపు గృహంలో వెంకట సుబ్బమ్మ వుండగా, కుటుంబ సభ్యులు తీసుకెళ్ళారని. ఇది సహించలేక ఆమె తమ్ముడు గడ్డపలుగుతో పొడిచేసినట్టు తెలుస్తున్నది.

మృతదేహాన్ని ఎవరికి తెలియకుండా దహనం చేయడానికి ప్రయత్నించగా ఒక అజ్ఞాత వ్యక్తి స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టర్‌కు ఫోను ద్వారా తెలియజేయగా, ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వెంకటేశ్వరరావు తన బృందంతో సహా వెళ్ళి సగం కాలిన శవాన్ని స్వాధీనం చేసుకొని, శవపరీక్ష చేయించి కేసు రిజిస్టరు చేశారు.

ముద్దాయి పరారీలో వున్నారు.

భాను ప్రతాప్‌సింగ్ ఈనెల 25న విజయవాడ రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 18 — ఈ నెల 25న కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ భాను ప్రతాప్‌సింగ్ విజయవాడ వస్తున్నారు. రైస్ మిల్లర్స్ హాలులో ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు జరిగే ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల మహాసభను ప్రారంభించడానికి ఆయన సమ్మతించినట్టు శ్రీ ఎం. భావనారి నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

మహాసభను ఏర్పాటు చేసేందుకు శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన ఆహ్వానసంఘం ఏర్పాటయింది. శ్రీ అట్లూరి సుబ్బారావు నివేదిక సమర్పిస్తారు.

వాతావరణం

హైదరాబాద్, సెప్టెంబర్ 19—కోస్తా ఆంధ్రప్రదేశ్, ఉత్తర తెలంగాణ ప్రాంతాలలో ఋతుపవనాలు బలహీనంగా వున్నకారణంగా వర్షపాతం చెదురుమదురుగా వున్నది. రాయలసీమలో వర్షపాతం అక్కడక్కడా వుండగా దక్షిణ తెలంగాణలో వాతావరణం పొడిగా వున్నది.

రాబోయే 48 గంటలలో కృష్ణ,గుంటూరు జిల్లాలలోనూ, ఉత్తర తెలంగాణాలోను ఒకమాదిరి నుంచి భారీవర్షాలు, నెల్లూరు రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో ఒక మాదిరి వర్షాలుపడే సూచనలు వున్నాయి.

అనంతపూర్‌లో మూడు, జమ్మలమడుగు, నిజామాబాద్, బొబ్బిలిలో రెండు సెంటీమీటర్ల వర్షంకురిసినట్టు రికార్డు అయింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

విషయం: 1977 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా సవరణ ముమ్మర కార్యక్రమం – ముసాయిదా జాబితా ప్రకటన–చేర్పులు అభ్యంతరాలు తెలియజేయుట.

1977 జనవరి 1వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని శాసనసభా నియోజక వర్గాలలో ఓటర్ల జాబితాల సవరణ ముమ్మరంగా కొనసాగిస్తున్న విషయం ప్రజలకు తెలుసు. 1977 జూన్‌లో ఓటర్ల జాబితా తయారుచేసే కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తిరిగి ఓటర్లనుచేర్చే కార్యక్రమాన్ని ఎన్యూమరేటర్లు చేపట్టారు. ఎన్యూమరేటర్లు సేకరించిన వివరాలను సూపర్‌వైజరీ ఆఫీసర్లు పరిశీలించిన తరువాత ఓటర్ల జాబితాలను కొత్తగా తయారుచేసే అచ్చువేయడం జరిగింది. 1977 సెప్టెంబరు 14వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితను ప్రకటించడం జరిగింది. ఈ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రజలు పరిశీలించి ఈ క్రింది కార్యాలయాలలో 1977 అక్టోబరు 14వ తేదీవరకు ఉచితంగా చూచుకోవడానికి లభ్యమౌతాయి.

గ్రామీణ ప్రాంతాలలో:–

ఆయా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్స్ (ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు) తాసిల్దార్లు (అసిస్టెంట్ ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు) గ్రామ పంచాయితీలు మునిసిపాలిటీల కార్యాలయాలలో.

హైదరాబాదు సికింద్రాబాద్ జంటనగరాలలో:–

స్పెషల్ ఆఫీసర్ కార్యాలయం, ఎమ్.సి.హెచ్. మరియు ఆయా డిప్యూటి కమిషనర్ ఆఫ్ సర్కిల్ ఆఫీసు వారి కార్యాలయాలు మరియు ఎమ్.సి.హెచ్. హైదరాబాదు మరియు సికింద్రాబాదు (ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్).

2. అర్హత గల ఓటర్ల పేర్లు కొన్ని అసలు లేకపోవుట లేదా పొరపాటున ఈ ముసాయిదా జాబితాలో తప్పుగా అచ్చుఅయ్యే అవకాశం ఉన్నది. అదేవిధంగా చాలా కొద్దిమంది వోటర్ల అర్హతలేని వారిపేర్లుకూడా ఈ జాబితాలోనే ఉండి ఉండవచ్చు. అందువల్ల పైన తెలియజేసిన కార్యాలయాలకు వెళ్ళి ఆ జాబితాలు చూసి తమ కుటుంబంలో అర్హత గల వారి పేర్లు లేకపోయినా కుటుంబ సభ్యుల పేర్లు తప్పుగా ప్రచురించినా లేక ఎవరిపేరైనా ఓటర్ల జాబితాలలో ఉండటానికి అభ్యంతరమున్నందుకు సంబంధించిన ఎలక్ట్రొరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌కు గాని లేదా అసిస్టెంటు ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌కు 1977 అక్టోబరు 14 వ తేదీనగాని అంతకు ముందుగాగాని పేర్లు చేర్చడానికి 6 వ నెంబరుఫారం అభ్యంతరాలు తెలియజేయడానికి 7 వ నెంబరుఫారం సవరణలు తెలియజేయడానికి 8 వ నెంబరు ఫారంలు దాఖలు చేయవలసిందని

లాహోర్‌లో అల్లర్లు: ఒకని మృతి

ఇస్లామాబాద్, సెప్టెంబర్ 19— పాకిస్తాన్‌లో ఎన్నికల ప్రచారం ప్రారంభమైన సందర్భంలో నిన్న లాహోర్‌లో దౌర్జన్యం చెలరేగింది.

మాజీ ప్రధాని భుట్టో అనుకూల, ప్రతికూల వర్గాల మధ్య తుపాకీ కాల్పులు జరిగాయి. ఈ కాల్పులలో ఒకరు మరణించారని. ముగ్గురు గాయపడినారని అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

నగరంలో ఒకచోట తమ పార్టీ పతాకాలను ప్రతిష్ఠించుకొనే విషయమై రెండు వర్గాలమధ్య సంఘర్షణ చెలరేగింది. పాకిస్తాన్‌లో అక్టోబరు 18వ తేదీన జనరల్ ఎన్నికలు జరగనున్నాయి.

పి.సి.సి. సర్వసభ్య సమావేశాలఏర్పాటు

శ్రీ వి.బి. రాజు స్పష్టీకరణ

హైదరాబాద్, సెప్టెంబరు 19—ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేసే హక్కు ఎ. ఐ. సి. సి. కి, పి.సి.సి. కి మాత్రమే వున్నదని ఎ ఐ సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు స్పష్టం చేశారు

విన్నెఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ; వచ్చే నెలలో పి. సి సి సమావేశాన్ని ఏర్పాటు చేయగలమని కర్నాటక పి. సి. సి. అధ్యక్షుని నుంచి తమకు లేఖ అందిందని ఆయన తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నెం. బి/ఇ. 2/77

దిగువ సీయబడిన పనికొరకు సీలుచేయబడిన పబ్లిక్ టెండర్లు ది 24-10-77 గం. 15-00 ల వరకు క్రింది వంతకముదారునిచే కోరబడుచున్నవి.

టెండరు నెం	పని వివరము	సుమారు విలువ	ధరావత్తు
		రు	రు
బి/ఇ. 2/77	విజయవాడ — ప్రతిపాదించబడిన కొత్త బుకింగ్—కం—ఎంక్వయిరీ కార్యాలయం—విద్యుదీకరణ	1 80,000/	4,500/-

నిర్ణీత ఫారములలోగల టెండరు ఫారములు డివిజనల్ సూపరింటెండెంటు, (ఎలక్ట్రికల్) దక్షిణ మధ్యరైల్వే. విజయవాడ—520 001 వారి కార్యాలయము నుండి రు. 20/—వగదు చెల్లింపుపై పొందవచ్చును. టెండరు ఫారములు పోస్టుద్వారా పొందగోరినచో రు. 30/—లు చెల్లించాలి. ఈ మొత్తం డివిజనల్ క్యాషియర్ (పే), దక్షిణ మధ్య రైల్వే. విజయవాడ లేదా దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఎదైన స్టేషన్ మాస్టరుకు పంపవచ్చును. అందుమీదట పొందిన రశీదు పైవివ్వబడిన కార్యాలయమునకు టెండరు ఫారం జారీ కొరకు పంపాలి. టెండరు ఫారం విలువ వాపసు చేయబడదు మరియు టెండరు ఫారం మార్చుకొనుటకు వీలులేదు.

టెండరు ఫారములు జారీకు ఆఖరు తేదీ	22-10-77 గం. 17-00ల వరకు
టెండరు దాఖలు పరచవలసిన ఆఖరు తేదీ	24-10-77 గం. 15-00ల వరకు
టెండరు తెరయు తేదీ మరియు సమయం	24-10-77 గం. 15-30లకు

డివిజనల్ సూపరింటెండెంటు,
విజయవాడ

Pub 249/77-78

ఆంధ్రా యూనివర్శిటీ

ప్రకటన నెం. 3/77

దిగువ సీయబడిన ఉద్యోగములకు నిర్ణీత ఫారములలో దరఖాస్తులు రిజిస్ట్రారు ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారికి ది. 1-10-1977 లోగా చేరువట్లు కోరబడుచున్నవి. ప్రతి దరఖాస్తుతో పాటు నమోదు రుసుముగా రు. 10/- (రూపాయలు పది మాత్రం) క్రాసుచేయబడిన ఇండియన్ హాస్టల్ అర్డరు ద్వారా లేదా ఆ మొత్తం ఎ యు. జనరల్ ఎక్కౌంటు (ఆర్డినరీ)కు జమఅయ్యేలాగున స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియాకు పంపుతూ ఆ బ్యాంకు రశీదు దరఖాస్తుకు జతచేసి పంపాలి.

పోస్టు	ప్రొఫెసరి	ఉద్యోగములు రీడర్	లెక్చరర్
1. లా	—	1	1
2. స్పేస్ సైన్సెస్	—	2	1
3. ఇంగ్లీషు	—	—	2
4. ఎడ్యుకేషన్	—	—	1 (తాత్కాలికం)
5. స్టాటిస్టిక్స్	—	—	1 (తాత్కాలికం)
6. ఎకనామిక్స్	—	—	1+1 (తాత్కాలికం)
7. కామర్సు	1	1	4
8. మేనేజిమెంటు స్టడీస్ ఫర్ ఎమ్. బి. ఏ. ప్రోగ్రాం	2	—	—
9. సివిల్ ఇంజనీరింగు	—	—	1+1 (తాత్కాలికం)
10. ఫిజిక్స్	—	—	3
11. ఎలక్ట్రానిక్స్ ఇంజనీరు	ఒక ఉద్యోగం		
12. ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్	ఒక ఉద్యోగం		
13. జూనియర్ రీసర్చ్ ఫెలోషిప్స్ (హ్యూమనిటీస్ మరియు సోషల్ సైన్సులు మరియు సైన్సులలో	నాలుగు		
14. జూనియర్ రీసర్చ్ ఫెలోషిప్స్ (బోటనీ లేదా జూఆలజీలో	ఒకటి		

గమనిక:- ఎస్. సి./ఎస్. టి./బి. సి అభ్యర్థులకు రిజర్వేషన్ నిబంధన లెక్చరర్ ఉద్యోగములకు మరియు కడుపు నెంబర్లు 11 మరియు 12లో గల ఉద్యోగములకు వర్తిస్తుంది. పడుపు నెంబర్లు 13 మరియు 14లో పేర్కొన్న ఫెలోషిప్పులకు యస్. సి /యస్ టి. రిజర్వేషన్ నిబంధన వర్తిస్తుంది.

జీతం స్కేలు:-

ప్రొఫెసర్:- రు. 1,500-60-1,800-100-2,000 అసిస్టెంట్ 125/2-2,600

రీడర్లు:- రు. 1,200-50-1,300-60-1,900

లెక్చరర్లు: రు. 100-40-1,100-60-1,600

ఎలక్ట్రానిక్స్ ఇంజనీరు:-రు 400-40-800-50-950 (నాన్-డిస్టమేబుల్)

ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్: రు 320-14-460-15-580

జూనియర్ రీసర్చ్ ఫెలోషిప్స్: మొదటి రెండు సంవత్సరాలకు నెలకు రు 400/- మరియు తదుపరి నెలకు రు 500/- లుగా నిర్ణయించబడినది.

ప్రతి ఉద్యోగమునకు సంబంధించి నిర్ణీతమైన అర్హతల వివరాలు కావలసిన స్పెషలైజేషన్ క్రింది మరియు గుర్తించబడు ముఖ్యమైన అర్హతల వివరాలు దరఖాస్తుతో పాటు ఇవ్వబడతాయి.

దరఖాస్తు ఫారము అభ్యర్థనలకు స్వంత చిరునామా గల స్టాంపులు అంటించబడిన కవరు మరియు ఒక రూపాయకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చలానా లేదా క్రాసు చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు జతచేస్తూ శ్రీ పి. హనుమంతరావు, డిప్యూటీ రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరువారికి పంపుకో వచ్చును. జూనియర్ ఫెలోషిప్‌లకు దరఖాస్తు రుసుం మరియు నమోదురుసుం లేదు. పైఉద్యోగములలోని ఖాళీలలో ఏదేని లేదా అన్ని పూర్తిచేయుట లేదా చేయకపోవుట లేదా సరియగు అభ్యర్థులు లేనిచో తక్కువస్థాయి అభ్యర్థులను హెచ్చుస్థాయికి ఎంపికచేయు హక్కు యూనివర్శిటీ రిజర్వు చేసికొనియున్నది. దరఖాస్తులు గల కవరు పైభాగమున "అప్లికేషన్ ఫర్ అపాయింట్ మెంటు టు ది పోస్టు ఆఫ్....." అని స్పష్టంగా వ్రాయాలి.

ఎమ్. గోపాలకృష్ణారెడ్డి,
రిజిస్ట్రార్.

గ్రామీణ అభివృద్ధి, లఘు పరిశ్రమలకు ప్రాధాన్యం

ఋణాల మంజూరులో ప్రపంచం బ్యాంకి వ్యూహం

వాషింగ్టన్, సెప్టెంబరు 19— గ్రామీణ అభివృద్ధి అంత తేలికయిన పనికాక పోయినప్పటికీ, అధికోత్పత్తికి, వారి ఆదాయం పెంపుకు పెద్ద సంఖ్యలో గ్రామీణ పేదలకు తోడ్పడే ప్రాజెక్టులను రూపొందించడం సాధ్యమని ప్రపంచం బ్యాంకి తెలియజేసింది.

గ్రామీణ రంగంలో అధికోత్పత్తికి, అభివృద్ధి కార్యక్రమాలలో పన్నకారు రైతులు పాల్గొనేటట్టు చేసే విధానాన్ని ఒక దేశం అనుసరించకపోతే తాను చేసే సహాయం చాలా కొద్దిగా మాత్రమే తోడ్పడుతుందని ఆ బ్యాంకి తెలియజేసింది.

1977 సంవత్సరపువార్షిక నివేదికలో ఆ విషయం తెలియజేసింది. భవిష్యత్తులో తానుచేసే సహాయం వ్యూహాన్ని ఆ నివేదికలో వివరించింది. గ్రామీణ అభివృద్ధి, లఘు పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు.

అయితే, అదేసమయంలో పేదరికంలో వున్న దేశాలకు విదేశీ సహాయం కొనసాగించవలసిన అవసరం వుందని ఆ నివేదికలో హెచ్చరించారు.

వర్తమాన దేశాలలో అధిక సంఖ్యలో వున్న పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వ్యవసాయం కీలకం అని ఆ నివేదికలో తెలియజేశారు.

అభివృద్ధి వ్యూహంలో వ్యవసాయానికి పారిశ్రామికీకరణ. పట్టణ అభివృద్ధి ప్రోత్సాహం కలిగించేదిగా వుండాలన్నారు.

ప్రపంచం బ్యాంకి. అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 1977 జూన్‌తో అంతమైన ఆర్థిక సంవత్సరంలో 706.7 కోట్ల అమెరికా డాలర్లు ఋణంగా ఇచ్చాయి.

1977 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచం బ్యాంకి 52 దేశాలకు 575.9 కోట్లు డాలర్లు మేరకు 161 ఋణాలు ఇచ్చింది. 1976 ఆర్థిక సంవత్సరంలో కంటే ఇది 78.2 కోట్ల డాలర్లు ఎక్కువ. 1976 సంవత్సరపు డాలర్ విలువతో లెక్కవేస్తే, 1977లో బ్యాంకి ఇచ్చిన ఋణం పెరుగుదల 39.1 కోట్లడాలర్లు, అంటే 7.8 శాతం ఎక్కువ

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ వడ్డీ లేకుండా. 50 సంవత్సరాలలో తిరిగి ఇచ్చే షరతుపై 36 దేశాలలోని 67 ప్రాజెక్టులకు మొత్తం 130.8 కోట్ల డాలర్లు ఋణంగా ఇచ్చింది. 1976 ఆర్థిక సంవత్సరంలో 39 దేశాలలోని 73 ప్రాజెక్టులకు 165.5 కోట్ల డాలర్లు ఋణంగా ఇచ్చింది. అంటే 1977లో 34.7 కోట్ల డాలర్లు తక్కువ ఇచ్చినదన్నమాట.

1977 ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ భారతదేశానికి మొత్తం 48.1 కోట్ల డాలర్లు, ప్రపంచం బ్యాంకి మొత్తం 26.9 కోట్ల డాలర్లు ఋణంగా ఇచ్చాయి. బోంబెహైకో 15 కోట్ల డాలర్లు, టెలికమ్యూనికేషన్లకు ఎనిమిది కోట్ల డాలర్లు ప్రపంచం బ్యాంకి భారతదేశానికి ఋణంగా ఇచ్చింది.

బ్రిటన్‌లో ఇండియా హైకమిషనర్‌గా నియమితులైన శ్రీ ఎస్. జి. గోరే

కేంద్ర ప్రభుత్వంచే ఋణాల స్వీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19— అక్టోబరు ఒకటవ తేదీ నుంచి మూడవ తేదీ వరకు వ్రభల నుంచి 450 కోట్ల రూపాయలు ఋణం తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ ఋణాలకు ఆరు నుంచి ఆరున్నర శాతం వడ్డీ చెల్లించడం జరగుతుంది. 1,50,000 రూపాయల మేరకు ఇచ్చిన ఋణానికి ఆదాయం పన్ను మంచి మినహాయింపు వుంటుంది.

తయిరో నమీపంలో 17వ తేదీన రెండు రైళ్ళు ఢీకొనగా 15 మంది మరణించారు.

సంగ్రహ వార్తలు

మద్యనిషేధం అమలు తమిళనాడు నిర్ణయం

మద్రాసు, సెప్టెంబరు 19— మద్య నిషేధాన్ని ఉల్లంఘించిన నేరాలను పట్టుకోడానికి ఆ చట్టాన్ని దిక్కరించినవారిపై చర్యతీసుకోడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించినట్టు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.జి. రామచంద్రన్ నిన్న ప్రకటించారు.

రాష్ట్ర మద్యనిషేధ మండలి ఏర్పాటు చేసిన కార్యకర్తల పనికు ప్రారంభోత్సవం చేస్తూ, ఆ విభాగం మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించినవారిపై చర్యలు తీసుకోవడమేగాక ఆ నేరాలు చేసేవారితో కుమ్మక్కైన పోలీసు అధికారుల విషయంకూడా చూస్తుందని ఆయన అన్నారు.

బన్సీలాల్‌కు బెయిల్ నిరాకరణ

చండీగర్, సెప్టెంబర్ 19—తనపై వచ్చిన, రానున్న అన్ని కేసులకు వర్తించే విస్తృతమైన యాంటిసిపేటరీ బెయిల్‌కై మాజీ రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్ దరఖాస్తును పంజాబ్, హర్యానా హైకోర్టు మొన్ననిరాకరించింది.

ఇంకా చేయని నేరాలకు ఫిర్యాదులు దాఖలుకాని నేరాలకువర్తించేయాంటిసిపేటరీ బెయిల్ మంజూరును సి. ఆర్. పి. సి. లోని ఏ సెక్షన్ అనుమతించదని న్యాయమూర్తులు ప్రకటించారు.

ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి హఠాత్తుగా స్వదేశంతిరిగిరాక

టెల్‌అవీవ్, సెప్టెంబర్ 19 — ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి మోషేదయాన్ అనుకోకుండా మొన్న రాత్రి ఇజ్రాయెల్ తిరిగివచ్చారు ప్రెసిడెంట్ కార్టర్, విదేశాంగ మంత్రి సైరస్‌వాన్స్‌లతో చర్చలు జరపడానికి యూరప్ నుంచి ఆయన అమెరికా వెళ్ళవలసి వుంది.

వ్రధాని మెనాచెమ్ బెగిన్‌కు వివేదికను సమర్పించడానికి తాను జెరూసలెం వెడుతున్నట్టు దయాన్ విమానాశ్రయంలో విలేకరులతో చెప్పారు.

అగ్నేయ ఆసియా దేశాలతో ఇండియా సంబంధాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19— అగ్నేయాసియా దేశాలతో ఇండియా సన్నిహిత సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను కలిగి వుండాలని జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

అగ్నేయాసియా అధ్యయన సంఘం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో శ్రీచంద్రశేఖర్ ప్రసంగిస్తూ అగ్నేయాసియా దేశాలతో వెయ్యి సంవత్సరాల నుంచి సన్నిహిత సంబంధాలున్నాయని పేర్కొన్నారు.

దేశ రక్షణకు ఇథియోపియా ప్రజా సమీకరణ

నైరోబీ, సెప్టెంబరు 19- తమ దేశంపై దాడి చేస్తున్న సోమాలీ దళాలతోను, ఎరిట్రియన్ గెరిల్లాలతోను పోరాడడానికి ఆయుధాలు వున్నా, లేకపోయినా, దేశంలోని శక్తి కలిగిన ప్రతి పౌరుని ఇథియోపియా మొన్న సమీకరించింది.

"మీ విప్లవ మాతృభూమి తన రక్తాన్ని చిందిస్తున్నది" అని అడిస్‌ఆబాబా రేడియో మొన్న దేశప్రజల నుద్దేశించి ప్రసారం చేసింది.

సి. బి. ఐ. ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19— ప్రధాని కుమారుడు శ్రీ కాంతిలాల్. రక్షణ మంత్రి కుమారుడు శ్రీ సురేంద్రకుమార్, పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ బహుగుణ భార్య శ్రీమతి కమలాబహుగుణలపై తాము దర్యాప్తు చేస్తున్నట్టు వచ్చిన వార్తలను సి. బి. ఐ. నిన్న తిరస్కరించింది.

ఈ మేరకు సి బి ఐ విడుదలచేసినప్రకటనలో పై ముగ్గురిపైన దర్యాప్తు జరుగుతున్నట్టు కొన్ని పత్రికలలోవచ్చిన వార్తలు అసత్యాలని, నిరాధారాలని పేర్కొన్నారు. సి.బి.ఐ. అటువంటి దర్యాప్తుజరపడం లేదన్నారు.

ఆత్యయికస్థితిలో ఒరిస్సాలో ప్రయివేట్ గూఢచారి సంస్థ

భువనేశ్వర్, సెప్టెంబర్ 19— ఆత్మయికస్థితి సమయంలో, కాంగ్రెసు ప్రభుత్వ పాలన కాలంలో ఒరిస్సాలో ఒక ప్రయివేట్ గూఢచారి సంస్థ పనిచేస్తుందేదని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీనీలమణి రౌత్రాయ్ శాసనసభలో ఈనెల 15నవెల్లడించారు. ఈసంస్థకు అప్పటిపోలీసు ఐ. జి విలహాదారుగాపనిచేశారని, రహస్య సమాచారాన్ని సేకరించేందుకు ఈ సంస్థలోని యువకులకు ఉన్నత పోలీసు అధికారులు శిక్షణ ఇచ్చే వారని ముఖ్యమంత్రి తెలియజేశారు. కాంగ్రెసు పార్టీ కోసరం, కొందరు వ్యక్తుల కోసమట్టుకే ఈ సంస్థ పనిచేస్తుందేదని ఆయన అన్నారు.

పారిశ్రామిక వాటికల పరిసరాలలో ఆరు కోట్ల ఖర్చుతో 1800 గృహాలు

విశాఖపట్నం, సెప్టెంబరు 19— గృహ నిర్మాణ, పట్టణ అభివృద్ధిసంస్థ (హడ్కో) కల్పించే ఆరు కోట్ల రూపాయలతో, రాష్ట్రంలోని కొన్ని పారిశ్రామిక వాటికల చుట్టుపట్ల పారిశ్రామికులకు 1800 గృహాల నిర్మాణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రాథమిక పారిశ్రామిక అవసరాలు సమకూర్చే సంస్థ చేపట్టింది.

నివాస గృహాలు లేకపోవడం వల్ల పరిశ్రమల విస్తరణకు అడ్డంకిగా వున్నచోట్ల పారిశ్రామిక వాటికలలో పరిశ్రమలు ఎక్కువ చేసే ప్రయత్నంగా ఈ గృహ నిర్మాణ కార్యక్రమం చేపట్టారు.

ఆ కార్యక్రమం ప్రకారం హైదరాబాద్‌లోని పారిశ్రామిక వాటికల చుట్టు ఆరు వందల ఇళ్ళు, విజయవాడలో నాలుగు వందలు, విశాఖపట్నం, కాకినాడలో మూడు వందలు, కరీంనగర్‌లో నూరు ఇళ్ళు నిర్మిస్తారు.

విశాఖపట్నంలో ఇప్పటికే 50 గృహాల నిర్మాణం పూర్తి అయ్యింది. కోటి రూపాయల ఖర్చులో విజయవాడ, కాకినాడలలో పాటు రెండవ దశలో మిగిలిన వాటి నిర్మాణం చేపడతారు

ఇదిలావుండగా, భారత ఆహార వాణిజ్య సేవలు ఆ స్థావరంపై దాడిచేశాయి. వంస్థ గిడ్డంగులకొరత సమస్యను ఎదుర్కొంటున్నది విజయవాడ, విశాఖపట్నం, గుడివాడ, శ్రీకాకుళం, నత్తెనపల్లిలో 30 గిడ్డంగుల నిర్మాణం బాధ్యతను ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థకు అప్పగించారు. 30 లక్షల రూపాయల వ్యయం అయ్యే ఆ గిడ్డంగుల నిర్మాణం వచ్చే సంవత్సరానికి పూర్తి చేయవలసివుందని కార్పొరేషన్ వర్గాలు తెలియజేశాయి.

రాష్ట్రానికి జనతాపార్టీ కమిటి నియామకం తీరుపట్ల అసంతృప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 19 — ఢిల్లీ రావలసిందిగా శ్రీ గౌతు లచ్చన్నకు జనతా పార్టీ నుంచి ఆదేశం వచ్చినట్టు తెలుస్తున్నది. అయితే బొంబాయిలో అత్యవసరమైన పని వుండడంవల్ల ఆయన మొన్న బొంబాయి వెళ్ళారు

ఆంధ్రప్రదేశ్‌లోని పరిణామాలపట్ల ముఖ్యంగా కొత్తగా ఏర్పాటయిన జనతా పార్టీ అడ్‌హాక్ కమిటీపట్ల కొందరు ఉన్నత నాయకుల దృష్టిని గురించి కేంద్ర జనతా నాయకులు తెలుసుకోవడం.

అడ్‌హాక్ కమిటీలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడంలో కేంద్ర వైఖరిని జనతా పార్టీలోని కొన్ని అసంతృప్తి వర్గాలు బాహాటంగానే విమర్శిస్తున్నాయి.

రాష్ట్రంలో నిర్దేశమయిన అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో ఒక పదవకాశాన్ని కోల్పోయిందని అగ్రనాయకులలో ఒకరు వ్యాఖ్యానించారు.

ఈ అడ్‌హాక్ కమిటీ రాష్ట్ర ప్రజలలో పార్టీపట్ల విశ్వాసాన్ని కలుగజేయలేదని మరొక అగ్రనాయకుడు పేర్కొన్నారు.

దక్షిణ లెబనాన్ పట్టణంపై ఇజ్రాయెల్ విమానాలదాడులు

బీరూట్, సెప్టెంబరు 19—దక్షిణ లెబనాన్‌లోని అయామ్ పట్టణంపద్ద లెబనాన్, పాలస్తీనా పైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు గత శుక్రవారం రాత్రి దాడి చేశాయి

పర్జాయోన్- కాశియా రంగంలో లెబనాన్ జాతీయ, పాలస్తీనా సంయుక్త దళాలకు, మితవాద సేనలకు మధ్య పోరాటం విస్తృత మౌతున్న సమయంలో ఇజ్రాయెల్ సేనలు ఆ స్థావరంపై దాడిచేశాయి.

వర్గీకృత ప్రకటనలు

కోర్టు నోటీసు

నెల్లూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మున్సబ్ కోర్టులో

O.S. No. 167/77

దోర్నాదుల సుబ్బారావు—వాది.

V S

చక్కిలాల బాలసుబ్రహ్మణ్యం—ప్రతివాది

పైన కనువరచిన ప్రతివాదిపై బాకీ రాబట్టుకొనుటకు వేసిన దావా ప్రతివాది నోటీసు సమితం 30-9-77లేదీకి వాయిదా వేయబడియున్నది. కనుక సదరు తేదీన కోర్టులో పగలు 10-30 గంటలకు ప్రతివాది హాజరుకావిచో పరోక్షముగ తీర్మానించబడునని ఇందుమూలముగ తెలియజేయదగినది.

E.V. శర్మ.
వాది తరఫున వకీలు.

మరువేలము నోటీసు

శ్రీకాళహస్తి మున్సిపాలిటి

చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి మున్సిపాలిటికి చెందిన పబ్లిక్ నోటీసు 27 మోడల్ A.P.C. 1227 నెంబరుగల టెండరును 15-10-77 తేది ఉదయము 11-00 గంటల నుండి మున్సిపల్ ఆఫీసు ఆవరణము నందు మరువేలము చేయబడును. సదరు వేలములో పాల్గొనువారు రు. 500/- డిపాజిట్టు చెల్లించి వేలములో పాల్గొనవలయును. తదితర వివరములు శ్రీకాళహస్తి మున్సిపల్ ఆఫీసులో పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం) పి. శ్రీరాములునాయుడు
కమిషనర్ మరియు ప్రత్యేకాధికారి
ది 17-9-77

వుయ్యూరు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

Roc. No. 45/76 ది. 17-9-1977

ది 1-10-1977 లేదీ శనివారం సాయంత్రం 3-00 గంటలకు వుయ్యూరు గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణాధికారిని ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు పంచాయతీ రిజిస్టర్డు కాంట్రాక్టర్లు వద్ద నుండి సీలుచేసిన టెండర్లు స్వీకరించబడును. అదే రోజు 3-30 గంటలకు హాజరయిన కంట్రాక్టర్ల సమక్షమువందు పరిశీలించబడును. ప్రతి పనికి ఎదుటగా చూపబడిన డిపాజిట్టు చెల్లించి టెండరు దాఖలు చేయవచ్చును. A షెడ్యూలు దాఖలా పనికి షెడ్యూలు ఫారములు పంచాయతీ కార్యాలయములో అమ్మబడును. మిగిలిన పనులకు ఎస్టిమేట్ వివరములు పంచాయతీ కార్యాలయమునుండి తెలుసుకొనవచ్చును.

ఎ—షెడ్యూలు: (3rd call)

వ. నెం.		ఎస్టిమేటు	డిపాజిట్టు
		రు	రు
1.	శివాలయం వీధికి సిమెంటు కాంక్రీటు రోడ్డు వేయుట	60,000/-	3,000/-
2.	షరాబుబావి వీధికి సిమెంటు కాంక్రీటు రోడ్డు వేయుట	60,000/-	3,000/-
	బి షెడ్యూలు		
1.	కాలేజీ రోడ్డుకు రిపైవింగు గోడ కట్టుట	18,500/-	925/-
2.	దాము రామయ్య రోడ్డుకు రిపైవింగు వాలు పెంచి రోడ్డు వేయుట	7100/-	355/-
3.	నాగన్నగూడెంలో బాలం కోటయ్య పొలము నుండి ఇంద్రయ్యకోడు వరకు రోడ్డు వేయుట.	9000/-	450/-
4.	ఎగినపాడులో రోడ్డు రిపేర్లు చేయుట	8000/-	400/-
5.	మహమ్మద్ సాహెబ్ వీధి రిపైవింగ్ వాలు పెంచి రోడ్డు రిపేరు చేయుట.	12,800/-	640/-
6.	మటన్ మార్కెట్‌కు 5 గదుల షెడ్డు నిర్మించుట.	20,000/-	1000/-
7.	మటన్ మార్కెట్‌కు 4 గదుల షెడ్డు నిర్మించుట.	17,000/-	850/-

గ్రామ పంచాయతీ ఆఫీసు
ఉయ్యూరు
గన్నవరం తా॥ కృష్ణా జిల్లా

(సం) ఎస్. రామసుబ్బయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము, గుంటూరు-4

చిట్ టెండరు నోటీసు నెంబరు. 12/77-78 తేదీ 31-8-77

ఈ దిగువ షెడ్యూలులో ఉదహరింపబడిన పనికి లమ్‌సమ్ కంట్రాక్టు పద్ధతిలో సీలువేయబడిన టెండర్లు. ఈ దిగువ వంతకముదారునిచే తేదీ 11-10-77 సాయంత్రము 3-00 గంటల వరకు తీసుకొనబడి అదేరోజున సాయంత్రము 3 గంటల 30 నిమిషములకు అదేరోజున తెరువబడును.

క్లాసు 1 to IV తరగతుల కంట్రాక్టర్లు, ఈ దిగువ సూచింపబడిన పనులుచేయుటలో అనుభవము పేరు పొందిన వారమై టెండర్లు పెట్టుటకు అర్హులు.

టెండరు పెట్టగోరు అభ్యర్థులు షెడ్యూలు ఖరీదు నిమిత్తము ప్రతి షెడ్యూలునకు వ్రతివనికి ఎదురుగావున్నఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిపేర ఏదేని ఒక ప్రభుత్వ ట్రెజరీలో "882" P. W. III other remittences వద్దనుకు చెల్లించవలెను సదరు చలానా మరియు, తమ రిజిస్ట్రేషను దాఖలు మరియు తమ ఘనత అనుభవము తెలుపుదాఖలా జతపరచి టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులను ఈ క్రింది వంతకముదారునికి 30-9-77లోగా చేరునట్లు పంపవలెను.

టెండరు షెడ్యూళ్ళు 4-10-1977 నుండి 6-10-77 వరకు కార్యాలయము పనిచేయు వేళలలో స్వయముగా గాని లేక అధికారము పొందిన ఏజంటు ద్వారాగాని పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు దాఖలు చేయవలసిన తేదీ	టెండరు షెడ్యూలు ఖరీదు రూ.	పై	ధరావత్తు సొమ్ము: టెండరు దాఖలుపరచవలసిన తేదీ	టెండరు తెరువబడు తేదీ	పనిని పూర్తి చేయవలసిన కాలము	పెండింగు పనులకు ఎగువగల తరగతి కంట్రాక్టరు
(1)	(2)	(3)	(4)		(5)	(6)	(7)	(8)
1.	వినుకొండ మువ్వరాజువారి పాలెము రోడ్డులోని గుండ్లకమ్మ మీద మైనర్ బ్రిడ్జి 2/3-4 లో అప్రోచుల నిర్మాణము	నరసారావుపేట ఆర్. & బి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	104—25	రు.	3600/-	రు. 2460/-	9 మాసములు	IV

సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆర్. & బి సర్కిల్. గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల మరియు విద్యుత్‌శాఖ, నీటి పారుదల విభాగము

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము — ఇరిగేషన్ సర్కిల్. నెల్లూరు-3

చిట్ టెండరు నోటీసు నెంబరు 25/77-78

కాంట్రాక్టు పద్ధతి : లంప్‌సమ్

పిలువేసిన టెండర్లు యీ క్రింద కనవరిచిన తరగతులలో జి ఓ నెంబరు 1077 పి. డబ్ల్యు. డి తేదీ 10-7-67 ప్రకారం రిజిష్టరు కాబడిన కాంట్రాక్టర్ల వద్ద నుండియు, మరియు ప్రవిస్తరించిన కాంట్రాక్టుసంస్థల నుండియు ఈ దిగువ కనుపరిచిన పనికిగాను నెల్లూరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు, నీటిపారుదలశాఖ, నెల్లూరువారికి గాని లేక వారిచేత నియమించబడిన అధికారిచేగాని క్రింద నమోదుపరిచిన తేదీలో సాయంకాలము 3 గంటలవరకు, తీసుకొనబడును. అదేరోజున సాయంకాలము గం॥3-30 నిమిషములకు దరఖాస్తుదారుల సమక్షమున గాని వారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షమునగాని తెరువబడును.

వరుస క్రమము	పని పేరు	తరగతి	టెండరు షెడ్యూలు ఖరీదు	టెండరు దాఖలు చేయవలసిన తేదీ	టెండరు తెరువబడు తేదీ	పనిని పూర్తి చేయవలసిన కాలము	పెండింగు పనులకు ఎగువగల తరగతి కంట్రాక్టరు
1.	నెల్లూరు జిల్లా-రాపూరు తాలూకా — గ్రిద్దలూరు గ్రామములో చవిటివాగు నకు అడ్డముగా క్రొత్తి చెరువును నిర్మించుట.	1,2	రు. 104/-	12-10-77 నుండి 14-10-77 వరకు	18-10-77	11-10-77	15,000	ఒక సంవత్సరం

1. టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము నుండి తీసికొన్న పత్రములోనే దాఖలు చేయవలయును ఇతర పత్రములో స్వీకరించబడవు. టెండరు పత్రములు ఖరీదు చెల్లించి సదరు చలానా దంపత్తులో జతపరిచి సూపరింటెండ

ఆకాశవాణి

బుధవారం, సెప్టెంబరు 21

విజయవాడ

ఉ॥ 8-30 ఎలూరు సత్యనారాయణ : గానం. మ॥ 12-40 చిత్రతరంగిణి. 1-10 లలిత సంగీతం : ఎం. సత్యనారాయణరావు. 9-15 యువత—నిన్న, నేడు, రేపు : పాటి బండ సుందరరావు ఆంగ్ల ప్రసంగం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-15 లలిత సంగీతం: ఎం. వెంకటగోపాలం. 7-45 చిత్రసీమ. 8-00 పి. కుప్పుస్వామి : వయొలిన్, పాల్ఘాట్ వి. ఎ. నటరాజన్ : మృదంగం. మ॥ 1-30 సావిత్రి, దమయంతి — ఈనాడూ ఆదర్శప్రాయులేనా ? పి. విజయలక్ష్మి ప్రసంగం. సా॥ 8-00 శ్రీపాద వినాక పాణి : గానం

విశాఖపట్టణం

మ॥ 12-40 కె. కృష్ణమాచారి : వయొలిన్, 1-10 మధురిమ, సా॥ 5-30 కార్మికులు—క్రీడలు, 8-00 కాలం వీలునామా—అమంచి సోమసుందర్ స్వీయకవిత. 8-15 మనోరంజని.

మద్రాసు—ఎ

ఉ॥ 7-00 ఎం. ఎం దండపాణి దేశికర్, గానం. 8-00 టి. ఆర్ కృష్ణమూర్తి వీణై : నాదస్వరం, మ॥ 1-40 పి. ఎస్ చంద్రశేఖర్ : వయొలిన్. 2-10 రాజ మ్మాళ్ విజయరాఘవన్ : గానం.

మద్రాసు—బి

ఉ॥ 7-45 కె. మహాలక్ష్మి : వీణ. కె శ్రీధర్ : మృదంగం. 8-20 ఓ చీకటి రాత్రి—నాటిక రచన: జంధ్యాల. మ॥ 12-40 పాశ్చాత్య సంగీతం. సా॥ 8-15 ఉస్తాద్ అమీర్ఖాన్ : గానం. 10-00 పాశ్చాత్య సంగీతం.

వర్గీకృత ప్రకటన

కోర్టు నోటీసు

మ॥రా॥శ్రీ నందికొట్కూరు డి॥ మునసబు కోర్టులో O S No. 385 of 1976

వరాల సుబ్బారెడ్డి —వాది

VS

1. వయ్యద్ బాష
   S/o వయ్యద్ మోదిన్ షరీఫ్
   రిటైర్డు పారెస్టుగార్డు.
2. వయ్యద్ తాజెన్నిసాబీ —ప్రతివాదులు
   W/o వయ్యద్ బాష
   ఇద్దరు ఆత్మకూరు,
   నందికొట్కూరు TQ.

దావా నమ్మన్లు

వాది ప్రతివాదులమీద ఆయకం బాకి రాబట్టుకొనుటకు పై దావాను నాలుగుచేసినాడు ప్రతివాదులు 20-9-1977 రేపీడ ఉదయం 10 00 గంటలకు పై కోర్టులో హాజరై సమాధానంతెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

నందికొట్కూరు టి. బాలిరెడ్డి,
1-9-1977 వాది అడ్వొకేట్

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి 30 కోట్లు

—మంత్రి శ్రీ అప్పుడుదొర వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 19—రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం 30 కోట్ల రూపాయల అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించిందని, దీనిని పరిశీలనకోసం కేంద్రానికి పంపించడం జరిగిందని రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ కొమ్మూరు అప్పుడుదొర వెల్లడించారు.

విన్నఇక్కడి పత్రికావిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ; గిరిజనుల సాంఘిక, ఆర్థిక పరిస్థితుల మెరుగుపరచడానికి మారుమూలన వున్న గిరిజన గ్రామాలను జాతీయ రహదారులతో కలపడం చాలా అవసరమని, వింకు రోడ్లను నిర్మించే కార్యక్రమాన్ని అమలు పరచడం కోసం త్వరలో సర్వేను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

మంత్రిగా తాను పదవీ బాధ్యతలను స్వీకరించిన తరువాత, గిరిజనుల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ఇంత వరకు అమలు జరిపిన సంక్షేమ కార్యక్రమాలను అంచనా వేయడానికి విశాఖ జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో మంత్రి గత నాలుగు రోజులలో విస్తృత పర్యటన జరిపారు.

ఇంతవరకు సాధించిన ప్రగతిని తెలుసుకోవడానికి, విశాఖజిల్లాలోని గిరిజన ప్రాంతం అభివృద్ధికోసం ఒక భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించడానికిత్వరలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖకు చెందిన జిల్లా అధికారుల సమావేశాన్ని ఏర్పాటుచేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఇక్కడికి సమీపంలోని అనంతగిరిలో జరిగిన ఒక బహిరంగ సభలో, మంత్రి శ్రీ అప్పుడుదొర ప్రసంగించారు.

శాసన సభ్యుడు శ్రీ కె. వి. యస్. పద్మనాభరాజు సమావేశానికి అధ్యక్షత వహించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ శాసన మండలి సభ్యుడు, విజయనగరం సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి ఎల్. ఎన్. రాజు, శ్రీ తిడ్డి సన్యాసినాయుడు ప్రభృతులు ప్రసంగించారు.

వెనుకబడిన ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాల కల్పన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, సెప్టెంబరు 18 — రైతుల సంక్షేమానికి, వెనుకబడిన ఈ ప్రాంతానికి నీటిపారుదల సౌకర్యాలు కల్పించడానికి తాను ఎల్లప్పుడు కృషి చేయగలనని రాష్ట్ర గిరిజన సంక్షేమం మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ కె. అప్పుడుదొర ఉద్ఘాటించారు.

భోగాపురంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో శ్రీ అప్పుడుదొర మొన్నిప్రసంగిస్తూ, రాష్ట్రం మరింత శీఘ్రగతిన అభివృద్ధి సాధించడానికి కాంగ్రెసుకు, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు మద్దతు నివ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

గిరిజన సంక్షేమ కార్యకలాపాలను, గిడ్డంగుల నిర్మాణాన్ని, రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు కలుగచేయడానికి తాను అతి త్వరలో కార్యక్రమాలు చేపట్టగలనని శ్రీ అప్పుడు దొర వెల్లడించారు.

కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యుడు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. విశాఖ జిల్లాలో ఇద్దరు, ముగ్గురు తప్ప మిగిలిన లెజిస్లేటర్లంతా శ్రీ అప్పుడు దొరకు ముఖ్యమంత్రిమద్దతు నిస్తున్నారని ఆయన అన్నారు.

శ్రీ అప్పుడుదొర నాయకత్వ లక్షణాలను, కాంగ్రెసుకు ఆయన గత ముప్పై సంవత్సరాలుగా చేసిన సేవలను ప్రస్తుతిస్తూ, శాసనసభ్యుడు శ్రీ యు ఎ. సూర్యనారాయణరాజు శాసనమండలి సభ్యుడు శ్రీ పి. ఎల్. ఎన్. రాజు ప్రసంగించారు.

ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం శేషసాయి కూడా ప్రసంగించారు.

గ్రామ పంచాయతీ భోగాపురం సమితి ఉపాధ్యాయ సంఘం విజయనగరం విద్యుచ్ఛక్తి, రెవెన్యూశాఖలు ఇంకా పెక్కు ఇతర సంస్థల మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించాయి.

అంతకుముందు తల్లవలస గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి, వీధి లైటుకు జొన్నాడ గ్రామంలో వీధి లైట్లకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

పవరపల్లి గ్రామంలో బలహీనవర్గాల ప్రజలకు ఆయన గొర్రెలను పంపిణీ చేశారు

ఇందుకు విశాఖపట్నం వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఆర్థిక సహాయం చేసింది.

చిరతపల్లి, గోవిందపురం గ్రామాలను కూడా ఆయన సందర్శించారు. శ్రీ ఎం. కామేశ్వరరావు స్వాగతపత్రం సమర్పించారు.

భోగాపురం వెళ్ళేదారి పొడవునా శ్రీ అప్పుడు దొరకు ఘనస్వాగతం లభించింది. భోగాపురంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి పలువురు లెజిస్లేటర్లు, జిల్లాలోని సర్పంచ్‌లు, గ్రామ నాయకులు హాజరైనారు.

విజయనగరం

విజయనగరం, సెప్టెంబరు 19—ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విజయనగరం లయన్సుక్లబ్ ఆధ్వర్యాన జరిగిన సభలో విజయనగరం కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ వసంత వెంకట్రావుకు, ప్రస్తుత ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎల్. సత్యనారాయణకు సన్మానం జరిగింది

కలెక్టరు శ్రీమతి పి. చటర్జీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ ఎం. వి జగన్నాథరావు నివేదికను సమర్పించారు.

ఇదే సందర్భంగా లియోక్లబ్ వారు మాజీ ఉపాధ్యాయులు శ్రీ జి వి. చిదంబరరావును సన్మానించారు. శ్రీ ఆర్. శేషగిరిరావు వందన సమర్పణం చేశారు.

నర్సపూర్‌కు విద్యుచ్ఛక్తి

విజాపాబాద్, సెప్టెంబరు 19—ఆర్మూరు తాలూకా నర్సపూర్ గ్రామంలో ఈ నెల 13 వ తేదీన 1 30 లక్షల రూపాయల వ్యయంతో నెలకొల్పబడిన వీధి విద్యుద్దీపాలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ జి రాజారాం ప్రారంభోత్సవం చేశారు.

కోనసముద్రం గ్రామంలో కూడా కొలదిరోజులలో విద్యుత్ సరఫరా కాగలదని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ శ్రీ రాజేశ్వరరెడ్డి అభ్యర్థినిపై మంత్రి ఆ విధంగా చెప్పారు

సభకు శ్రీ సంతోషరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కె. ఎల్. నారాయణరెడ్డి తొలుత స్వాగతం చెప్పారు.

శ్రీ కె జి. హనుమంతరెడ్డి వందన సమర్పణ చేశారు.

మలేరియా నివారణ శిక్షణ తరగతులు

మలేరియా నివారణ శిక్షణ తరగతులను స్థానిక నెహ్రూ యువక కేంద్రం ఈ నెల 14వ తేదీన ఇక్కడ నిర్వహించింది.

ఆర్మూరు తాలూకాలోని తొమ్మిది యూత్‌క్లబ్‌లకు చెందిన 40మంది సభ్యులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యూత్ కో ఆర్డినేటర్ శ్రీ ఎ రామయ్య డాక్టరు శామ్యుయల్, (జిల్లా మెడికల్ ఆఫీసరు) డాక్టరు వసంతరెడ్డి (మెడికల్ ఆఫీసరు) ప్రసంగించారు.

విశాఖపట్నంలో అల్యూమినియం సల్ఫేట్ కర్మాగారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19—కోస్టల్ కెమికల్స్‌వారి అల్యూమినియం సల్ఫేట్స్ కర్మాగారానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 27వ తేదీన విశాఖపట్నంలో ప్రారంభిస్తారు.

ఇది రెండవ కర్మాగారం కాగా, మొదటి కర్మాగారం 1974 నుంచి విజయవాడలో ఉత్పత్తిని ప్రారంభించింది.

విశాఖపట్నంలోని కర్మాగారం రోజుకు 150 టన్నుల ఆలం ఉత్పత్తి చేస్తుందని మార్కెటింగ్ డైరెక్టరు శ్రీ ఆర్. లోకరంజన్ విన్నఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు

తొలుత ఈ ఉత్పత్తిని కాగితం తయారు చేయడానికి, మునిసిపాలిటీలలో వీధి పరిశుభ్రం చేయడానికి ఉపయోగిస్తారు.

దీనికి కావలసిన బాక్సైట్, పల్ఫ్యూరిక్ యాసిడ్‌లలో రెండవది విశాఖపట్నంవద్ద లభిస్తుంది విశాఖపట్నంలో ప్రారంభిస్తున్న ఈ యూనిట్‌కు 95 లక్షల రూపాయల వ్యయం అవుతుంది.

నెల్లూరు సహకార పంచదార ఫ్యాక్టరి డైరెక్టర్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, సెప్టెంబర్ 19—నెల్లూరు సహకార పంచదార ఫ్యాక్టరికి ప్రభుత్వం ఈ దిగువ డైరెక్టర్లను నియమించింది.

చైర్మన్: శ్రీ జి. రామచంద్రారెడ్డి (ఎం ఎల్.సి). డైరక్టర్లు: శ్రీయుతులు ఎం. గోపాలకృష్ణారెడ్డి (మాజీ జిల్లా పరిషత్ చైర్మన్), ఐ వెంకటాచలం. కోసూరు గోవిందయ్య. షేక్ మీరాసాహెబ్, ఏకశిరి రామయ్య. డాక్టరు సిహెచ్. నరసింహారావు, ఈదూరు అప్పలయ్య.

నిత్యవిపణి

వెండి—బంగారం ధరలు

బొంబాయి

బొంబాయి, సెప్టెంబరు 19—

బంగారం	630-00
వెండి	1,205-00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబరు 19—

నువ్వుల మానె క్వింటాలు	840,00
ఆముదం విడిగా క్వింటాలు	650,00
కొబ్బరినూనె టిన్ను 16.06కిలోలు	221,00
వేరుపెనగ వండి రెడీ	92-00
వేరుపెనగ మానె	740-00
వేరుపెనగ గింజ	280-00

ధాన్యం—బియ్యం

విజయవాడ, సెప్టెంబరు 19—

అక్కుబళ్ళ ధాన్యం క్వింటాల్	96-00
మసూరి ..	116-00
మసూరి బియ్యం	190-00
అక్కుబళ్ళ ..	160-00

తాడేపల్లిగూడెం

ముస్సోరి (ధాన్యం) క్వింటాలు	120-00
అక్కుబళ్ల	105-00
ముస్సోరి (బియ్యం)	200-00
అక్కుబళ్ళ	180-00

కాకినాడ

ముస్సోరి (ధాన్యం)	124-00
అక్కుబళ్ళ	110-00
ముస్సోరి (బియ్యం)	2 0-00
అక్కుబళ్ళ	180-00

అపరాలు

విజయవాడ, సెప్టెంబరు 19—

కందులు క్వింటాల్	280-00
మినుములు	270-00
పెసలు	195-00
పెనగలు	206-00

పేరుసెనగ

కడప	260-00
ఆముదాలవలస	211-00

పేరుసెనగనూనె

విజయవాడ, సెప్టెంబరు 19—

విజయవాడ	891-00
నరసరావుపేట	921-00
విజయనగరం	890-00
చిత్తూరు	870-00

ధనియాలు

విజయవాడ	645-00

పొగాకు

విజయవాడ (ఉత్తరాది)		700-00

బెల్లం

చిత్తూరు	1వ రకం	150-00
	2వ రకం	121-00
	3వ రకం	100-00
అనకాపల్లి	మొదటి రకం	167-00
	రెండవ రకం	150-00
	మూడవ రకం	130-00

మిర్చి

విజయవాడ	ఒకటవ రకం	710-00
	రెండవ రకం	450-00

కొబ్బరికాయలు

	కొత్తవి	పాతవి
విజయవాడ	850-00	950-00
పాలకొల్లు	800-00	800-00

నార

విజయనగరం	ఒకటవ రకం	171-00
	రెండవ రకం	188-00
	మూడవరకం	155-00

అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు తగ్గింపు చెల్లనేరదు

—ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 19— ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ ప్రయివేటు ఎయిడెడ్ కళాశాల ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలకు తగ్గిస్తూ మే నెల 28వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు జి ఓ 591 చెల్లనేరదని, ఉపాధ్యాయులపట్ల ఆ ఆర్డరు వక్రంపు న్యాయసమ్మతం కాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి జస్టిస్ అల్లాడి కుప్పుస్వామి జస్టిస్ మాధవరావు తమ తీర్పులో నిర్ధారణ చేశారు

ఆంధ్ర, శ్రీవెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలు అనుబంధ ప్రయివేటు ఎయిడెడ్ కళాశాలలోని ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాలుగా నిర్దేశించాయి. ఆంధ్ర యూనివర్సిటీ సిండికేట్ ఈ వయః పరిమితిని నిర్ధారణ చేసింది

ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ శాసనాల సవరణ చట్టంలో ప్రభుత్వానికి ఉపాధ్యాయుల సర్వీసు విషయాలలో జోక్యం చేసుకొనదగు హక్కు వున్నందున, ప్రభుత్వం ఉపాధ్యాయుల వయః పరిమితిని 55 సంవత్సరాలకు జి. ఓ. 591 ద్వారా లోగడ తగ్గించినది.

తమ రిటైర్‌మెంట్ వయస్సు 60 సంవత్సరాలని లోగడ నిర్ణయించినంతలో, తాము అంతవరకు సర్వీసులో వుండగల హక్కు "వెస్టెడ్ రైట్" అయినందున ప్రభుత్వం ఉత్తర్వు చెల్లనేరదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఉపాధ్యాయులు రిట్స్ దాఖలు చేశారు.

న్యాయమూర్తులు ఉపాధ్యాయుల వాదనను అంగీకరించి, ప్రభుత్వం ఉత్తర్వును అమలుపరచరాదని, రిట్స్ దాఖలుచేసి సర్వీసులో వున్న ఉపాధ్యాయులను 60 సంవత్సరాల వయస్సు వరకు వుంచవలెనని, రిటైరయిన రిట్ పిటిషనర్లను మరల సర్వీసులోకి తీసుకొని 60 సంవత్సరాల వయసు వరకు కొనసాగించవలెనని ఆదేశించారు.

యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ వారి స్కీమ్ ప్రకారం ఉపాధ్యాయుల వేతనాల సవరణ, పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా నిర్ధారణచేసి, ఈ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి, యూనివర్సిటీలకు విధానాలనుఇచ్చునంతలో, ఇట్టిగ్రాంటును పొంది, రాష్ట్ర ప్రభుత్వం ఈ స్కీమ్‌నకు వ్యతిరేకంగా తమ ఇష్టానుసారం సర్వీసు షరతులను మార్చుటం సమంజసం కాదని న్యాయమూర్తులు అభిప్రాయపడినారు.

శ్రీ ఎన్. భక్తవత్సలం, శ్రీ సి. శర్మ ఉపాధ్యాయుల తరపున వాదించారు.

దశలవారీగా ఖాద్య తైలాల దిగుమతి

కేంద్రానికి నూనె మిల్లుల సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19— ఖాద్య తైలాల ధరలు మామూలు స్థితికి రావాలంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దశలవారీగా కనీసం అరు లక్షల టన్నుల ఖాద్య తైలాలను దిగుమతి చేసుకోవాలని రాష్ట్ర నూనె మిల్లుల సంఘం ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

నూనె మిల్లుల సంఘానికి చెందిన ప్రతినిధివర్గం ఒకటి కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ మోహన్ ధారియాను కలుసుకొని ఒక విజ్ఞాపనపత్రం సమర్పించింది. ఖాద్యతైలాల ధరల అదుపునకు గైకొనవలసిన చర్యలను విజ్ఞాపన పత్రంలో సూచించారు.

ప్రస్తుత బడ్జెట్ పేజసులో నూనెగింజల ఉత్పత్తి సంతృప్తికరంగా వున్నప్పటికి, అవసరాల దృష్టితో చూచినప్పుడు ఈ ఉత్పత్తులు స్వల్పమేనని ప్రతినిధివర్గం తెలిపింది. బడ్జెట్ పేజసులో 18 లక్షల టన్నుల వంట నూనెల ఉత్పత్తి కావస్తున్నదని, కాని ప్రస్తుత అవసరాలను తీర్చడానికి తప్పనిసరిగా దిగుమతి చేసుకోవాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు

ఇక్కడికన్నా ప్రస్తుతం అంతర్జాతీయ వివణిలో నూనెల ధర తక్కువగా వున్నందున నవంబరు, డిసెంబరు మాసాలలో అదనంగా మూడు లక్షల టన్నులను దిగుమతి చేసుకొనే ఏర్పాట్లు జరగాలని, ప్రభుత్వ సంస్థలేకాక, వాణిజ్య వర్గాల ద్వారా కూడా నూనెల దిగుమతి జరగడానికి అనుమతించాలని వారు పేర్కొన్నారు.

సభలు—సమావేశాలు

సికింద్రాబాద్, సెప్టెంబరు 19—దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ 8వ వార్షిక సమావేశం ఇక్కడ రైల్వే నిలయం ఆడిటోరియంలో ఈ నెల 23 వ తేదీన జరుగుతుంది సదుపాలేశాన్ని కేంద్రకార్మికశాఖ ఉపమంత్రి డాక్టరు రాంకృపాల్‌సింగ్ ప్రారంభిస్తారు. సభకు రాష్ట్ర జనతాపార్టీ నాయకుడు శాసన మండలి సభ్యులు శ్రీజూపూడి యజ్ఞ నారాయణ అధ్యక్షత వహిస్తారు.

మీ పంటలపై అధిక లాభాలు పొందండి...



అందుకే

ఫైజర్ ఎగ్రోమిన్

ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం-
మీ పంట దిగుబడులను 20% లేక అంతకుమించిగానీ పెంపొందించుకోండి

- ఎగ్రోమిన్ ఆకులపై వాడేందుకు అనువైన భారత దేశపు మొట్టమొదటి ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం.
- ఎగ్రోమిన్ నీటిలో కరుగుతుంది. ఇతర ఎగ్రో-కెమికల్స్‌కు అనుగుణ్యమైనది.
- ఎగ్రోమిన్ రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని పెంపొందిస్తుంది.
- ఎగ్రోమిన్ పైరు నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తుంది.

ఇంకా వివరాలకు వ్రాసేందుకు :
ఫైజర్ ఎగ్రోవెట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
పి.బి. బాక్స్ నం. 9417, బొంబాయి 400 093

Grant.28 TL

డిస్ట్రిబ్యూటర్సు : రావి రాఘవయ్య & సన్స్, విజయవాడ—. * మహాలక్ష్మి అగ్రో — వెట్ ఇండస్ట్రీస్, గుంటూరు-1. * సిహెచ్. యజ్ఞయ్య & సన్స్, సికింద్రాబాద్ - 500 003. * ఎదిరి అవిశేషయ్య, కర్నూలు. * రనకపూర్ణ ఫెర్టిలైజర్స్, ఖమ్మం, * జి. కొండారెడ్డి & కం, మహబూబ్‌నగర్. * విజయ ఏజెన్సీస్, వరంగల్. * కామదేను అగ్రో సీడ్స్, రాయచోటి. * రైతయారు సీడ్స్ & అగ్రో సర్వీసెస్, మదనపల్లి. * రామకృష్ణా ఫర్టిలైజర్స్, నెల్లూరు. పాడిగల్ గిరెప్పశెట్టి & సన్స్, ఆదోని.
డీలర్లు : సాయిబాబా ఏజన్సీస్, విజాపాబాద్. *ఎ. వి. నారాయణరావు & కంపెనీ, విజాపాబాద్.
ప్రాతినిధ్యము లేని ప్రాంతములకు డీలర్లు కావలెను.

రేపల్లెలో కలరా: ముగ్గురి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, సెప్టెంబరు 19—గుంటూరు జిల్లా రేపల్లెలో వారం రోజుల క్రితం పదిమందికి కలరా సోకింది. వారిలో ఒకబాలిక, ఇరువురు పెద్దవారు చనిపోయారు.

కలరా సోకినవారికి ప్రభుత్వం హాస్పిటల్స్‌లో వైద్యం చేస్తున్నారు.

మునిసిపల్ హెల్త్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. వి శేషగిరిరావు, సిబ్బంది కలరా నిరోధక ఇంజక్షన్‌లు చేస్తున్నారు.

ఇప్పుడు పరిస్థితి అదుపులో వున్నది.



చర్మవ్యాధులు

(ఆస్థ్మా, ఒళ్లు బలహీనతలకు నిపుణులు)

నల్ల, దురద, బిళ్లలు బిళ్లలుగా లేవటం, రంగు, పేళలు, నల్లచేళలు, నల్లరంగు, తెల్లమచ్చలు, తెల్లపాదలు, తెల్లచుక్కలు బొల్లి, బాపలు పొట్టు మొదలగు రోజు రావటం, తిమ్మిరి, దురదలు, పొడదుప్పుడు, ఇంకా కొన్ని చర్మ వ్యాధులకు, ఆస్థ్మా, కాసం, ఒళ్ళుబలం లేనివారు, జీవితసుఖం లేనివారు

మా ప్రధాన వైద్యులు

డా॥ ఆర్. వి. రాజన్‌గారు ఎల్. ఎం. పి. (ఇండి)

క్రింది కేంద్రములకు ప్రతి నెల వస్తున్నారు రోగము గలవారు మా వైద్యుని వెంటనే సంప్రదించి. వారి సలహాలో మందులను నయము చేసుకునే దానికి ఈ సందర్భాన్ని మరువకండి. సంప్రదించే ఫీజు రూ. 5-00

సంప్రదించు వేళలు : ఉ॥ 9 నుండి మ॥ 12 & సా॥ 2 నుండి 4 వరకు

ప్రతినెల 19, 20	హైదరాబాద్	— రాజ్‌మహల్ హోటల్, అబిడ్స్
21	రాజమండ్రి	— శాంతినివాస్ హోటల్, మెయిన్‌రోడ్.
22	తాడేపల్లిగూడెం	— శాంతినివాస్ హోటల్, రైల్వేస్టేషన్ ఎదుట
23	విజయవాడ	— మెయిన్ రోడ్, సాయిరంగంచౌక్.
24	గుంటూరు	— ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	నెల్లూరు	— శ్రీ కొమలా లాడ్జి, జె. జి. స్ట్రీట్.
26	తిరుపతి	— హోటల్ ఉదయ్, రైల్వే స్టేషన్ దగ్గర

KARTHIKEYA VAIDYASALAI
PALANI P.O. (624601) Tamilnadu.

రు. 200000 మీరు తప్పక గెలవాలి

తిరుపతి గ్రూపు
అద్భుత అవకాశము
రు. 200000 లేక రు. 100000
లేక 61000 ఇతర బహుమతులు
గెల్చుకొనటానికై
75 నెలల విశిష్టమైన ప్రణాళిక

కేవలం తెలియజేసి
గ్రూప్‌లో మాత్రమే మీరు నాలు
పాలుగురు కలుగలరు

సంచలనాత్మక వార్త

రు. 100000 ఒకదానికంటుకుండొకటి నాల్గు సార్లు గెలవగలరు. అంటే 5-వ, 10-వ, 15-వ, 20-వ డ్రాలో లేదా బ్యాంకు గ్యారంటిలో మీ పొదుపు మొత్తము తిరిగి పొందండి

మీ పెట్టుబడి కేవలం రు. 433 మాత్రము అయినా చూడండి!!

మొదటి నెల రూ. 23/- చెల్లించండి. తర్వాత రు. 22/- చొప్పున 20 నెలలకు మరియు 22వ నెలలో రు. 10/- మాత్రం చెల్లించండి మొదటి నెల గాను రు 23/- మనిఆర్డరు ఏ బ్యాంకు డిమాండ్ డ్రాఫ్ట్, పోస్టల్ ఆర్డరు లేక చెక్ లేక నగదు ద్వారా మీ సమీప శాఖకు పంపండి.

(వార్త ఆంధ్రాబ్యాంకువారు గుజరాత్ సేవింగ్స్ ఫేర ఎంత మొత్తానికైనా సబ్సులకుగాని ఏజంట్లకుగాని డ్రాఫ్టు ఉచితంగా ఇస్తారు)

ఇతర వివరాలకు మీ సమీప బ్రాంచినిగాని లేదా ఏజంటునుగాని సంప్రదించండి లేదా

గుజరాత్ సేవింగ్స్

ఆంధ్రప్రదేశములో గుజరాత్ సేవింగ్స్ శాఖలు

సోమవారం నుండి శనివారం వరకు 9.30 [illegible]
ఆదివారం 11 [illegible]

5-1-751, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్-1 టెలి: 53706
కొలవారి బిల్డింగ్ బెసెంట్ రోడ్, గాంధి నగర్, విజయవాడ-3 టెలి: 72152
46-22-5, స్టేషన్ రోడ్, వైజాగ్-530015
1-6-51, మార్కెట్ రోడ్, జగత్రియాల్ డా నుబెర్టా క్లినిక్ గాంధి చౌక్, నిజామాబాద్
1-6-5, శాస్త్రి రోడ్, కరీం నగర్
రాఘవపి రోడ్, వాల్‌గొండ
3-8-27, షా బజార్, మహబూబ్ నగర్
డి.నెం. 23/11/40 నెరాలా బిల్డింగ్ ఎల్లూరు బజార్, గుంటూరు-3
18/177, నెహరు రోడ్, కర్నూల్
8-24-151-కె.వి.పి. బిల్డింగ్ మెయిన్ రోడ్, రాజమండ్రి
గణేశ్ భవన్ హనం రోడ్ వరంగల్
వారంగల్-506 001
అత్రేయ విలాస్, మెయిన్ రోడ్, మచిలిపట్టం
1-5-51, సుందర్ లాడ్జి రోడ్, ఖమ్మం-507001
71, రత్నాలాల్, [illegible] 11, సరోజినీదేవి రోడ్, కొత్తపేట్ ఎదుట సికింద్రాబాద్-500 003
పి.ఆర్.రావ్, బిల్డింగ్, మెయిన్ బజార్, కాకినాడ
పి.వి.ఎస్. మెన్షన్, నెహరూ స్ట్రీట్, రేపల్లె
మన్సు సాయిలు తనుకులో పి.టి. పిక్కిలి 21/166, పాకాల్ ఫర్నీచర్ హౌస్ స్ట్రీట్, కడప్పా
37-1-238, బ్రంక్ రోడ్, బంగోల్ శంకర్‌బవన్, రింగ్ రోడ్, శ్రీకాకుళం
7-142 ప్రకాష్ రోడ్, ఆనందపూర్
15 కె.వి. మునిసిపల్ బిల్డింగ్ బ్రంక్ రోడ్, నెల్లూరు
5-అన్నపూరణా, మార్కెట్, జెర్‌హాన్‌పూర్
8-3-51, సుందర్ లాడ్జి రోడ్, కమ్మం-507001
అత్రేయ బ్యాంకు లిమిటెడ్ బాలాకు సమీపం బరంపురం-760 001.

H O 518, కలబాదేవి రోడ్, బొంబాయి-400 002
టెలి. నం : 310605, 310533
భారతదేశమంతా బ్రాంచీలు గలవు

వినుడ్‌లాల్ విచారణ కమిషన్

నోటిఫికేషన్

దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ (పర్సనల్ మరియు ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌శాఖ) నోటిఫికేషన్ నెం S. O 360 (E) తే 19 మే, 1977 ద్వారా శ్రీ కె ఆర్ వినుడ్‌లాల్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డు జడ్జితో ఏక సభ్య విచారణ కమిషన్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు కొంతమంది ఇతర రాష్ట్ర మంత్రులపై లేవదీసిన కొన్ని అభియోగముల విచారణక

VOLTAS

జోలోన్®

కీటకసంహారి/తవిటిపురుగులనాశని

మీ ప్రత్తి పంట పెరుగుదలలో ప్రతి దశయందు ఈ క్రింద చూపబడిన హానికరమైన కీటకములనుండి రక్షణనిస్తుంది.

ఆకుముడత, ఆకు ఎండు మరియు పొలుసు పురుగు

మచ్చల పురుగు, హీలియోథిస్, గులాబి పురుగు, దాసరి పురుగు, పొలుసు పురుగు మరియు ముక్కు పురుగు

మచ్చల పురుగు, గులాబి పురుగు, హీలియోథిస్, ఆకుచుట్టు పురుగు, దాశరి పురుగు, మరియు ఇతర ఆకుతినే గొంగళి పురుగులు, ఎర్ర నల్లి, బూడిద నల్లి, ముక్కు పురుగు, పొలుసు పురుగు, ఆకు ముడత మరియు తవిటి పురుగు.

జోలోన్ ప్రత్తి వంటను రసం పీల్చే, ఆకునుతినే మరియు ప్రత్తి కాయలను నాశనముచేసే హానికరమైన కీటకముల నుండి శక్తివంతముగా రక్షణ నిస్తుంది

జోలోన్ చాల కాలము నిలిచి పని చేయుట వలన మరియు తెగుళ్లను శక్తివంతముగా అరికట్టుట వలన పొదుపు చేకూరుస్తుంది

జోలోన్ వివిధ క్రిమికీటకాల సహజ శత్రువులకు హానిచేయదు మరియు తేనెటీగలకు నిరపాయమైనది.

జోలోన్ 35% ఇసి మరియు 4% పొడి రూపములలో లభిస్తోంది.

మీ అవసరములకు మీ జోలోన్ డీలరును కలుసుకోండి.

®జోలోన్ రోన్-పౌలెంక్ ఫ్యాంక్ ఫ్రాన్స్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

VT 2285

వోల్టాస్ లిమిటెడ్ అగ్రో-ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ డివిజన్
87/డి, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500 003 (ఆం.ప్ర)

జోలోన్‌ను జల్లండి క్రిమికీటకాల నుండి రక్షించండి.

లభించు ప్రదేశము : మైసూరు ఇన్‌సెక్టిసైడ్ కంపెనీ (ఆంధ్ర), 26-6-18 పచ్చవ పాపయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ-520 003, మైసూర్ ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ (ఆంధ్ర) 28/1165, నూనపల్ల స్టేషన్ రోడ్, నంద్యాల, మైసూర్ ఇన్‌సెక్టిసైడ్ కంపెనీ (ఆంధ్ర) 22, లాల్‌బహదూర్ స్టేడియం, హైదరాబాద్-500 001.

డేవిస్‌కప్ పోటీలలో ఫిల్‌డెంట్ ఫైనల్‌కు రాక

బ్యూనస్ ఎయిర్స్, సెప్టెంబరు 19— డేవిస్ టెన్నిస్‌కప్ అమెరికన్ జోన్ సెమీ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాకు చెందిన ఫిల్‌డెంట్ 6-4, 6-4, 6-3 స్కోరుతేడాతో అర్జెంటీనాకు చెందిన రికార్డోకానోను విన్న ఓడించి ఫైనల్స్‌కు చేరుకున్నారు. అంతకు ముందు ఫ్రాన్స్‌ను ఓడించిన ఇటలీతో ఆస్ట్రేలియా ఫైనల్స్ ఆడుతుంది.

యూరోపియన్ జూనియర్ హాకీ ఛాంపియన్‌షిప్

హాక్‌స్టోన్, ఇంగ్లండ్, సెప్టెంబర్ 19— ఇక్కడ జరిగిన యూరోపియన్ జూనియర్ హాకీ పోటీలలో ఫైనల్ పోటీలో విన్న 4-3 గోల్స్ తేడాతో పశ్చిమ జర్మనీ హాలెండ్‌ను ఓడించింది. ఆట మొదటి సగం పూర్తియ్యేవరికి హాలెండ్ రెండు గోల్స్ కొట్టి ఆధిక్యతతో వుండడం ఆటలో విశేషం. అప్పటికి పశ్చిమజర్మనీ జట్టు అసలు గోల్ చేయలేదు

కర్ణాటక జట్టుపై తమిళనాడు ఆధిక్యత

గుల్బర్గా, సెప్టెంబర్ 19—పి. రామచంద్రరావు స్మారక ట్రోఫీకై ఇక్కడ జరుగుతున్న ఇంటర్ అసోసియేషన్ మూడురోజుల క్రికెట్ మ్యాచ్‌లో విన్న రెండవ రోజు ఆట ముగిసే సమయానికి కర్ణాటక జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. మొదటిరోజు ఆటముగిసే సమయానికి మొదటి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 14 పరుగులు చేసిన తమిళనాడు జట్టు నిన్న తేనీటి విందు సమయం తర్వాత కొద్ది సేపటికి 225 పరుగులకు ఆలౌట్ అయింది. మొదటి ఇన్నింగ్స్‌లో కర్ణాటకపై తమిళనాడు జట్టుకు 104 పరుగుల ఆధిక్యత లభించింది.

ఖమ్మం జిల్లా స్త్రీల బ్యాడ్మింటన్ పోటీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, సెప్టెంబరు 19 — ఖమ్మం జిల్లా స్త్రీల షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్‌కొత్తగూడెంలో ముగిశాయి. ఫైనల్స్‌లో కొత్తగూడెం జట్టు పద్మజ, శశిరేఖ, ఖమ్మం జట్టు ఉమ రమలను 15-8, 15-10 స్కోరుతో ఓడించి విజయాన్ని సాధించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్య అతిథి సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. ఎన్. రామన్ పాల్గొన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. బెనర్జీ ఖమ్మం జిల్లాలో స్త్రీల కోసం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను జరపడం ఇదే మొదటిసారి అని అన్నారు.

శ్రీమతి లీల బహుమతులను అందచేశారు.

ఖమ్మంజిల్లా పరిషత్తు సెక్రటరీ శ్రీ సీతారాం సింగ్ తొలుత స్వాగతం పలికారు. చివరిలో కొత్తగూడెం బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ వందన సమర్పణం చేశారు.

ప్రవీణ్—ఐటెన్‌ల మధ్య చదరంగం పోటీ 'డ్రా'

ఇన్స్‌బ్రక్, ఆస్ట్రేలియా, సెప్టెంబర్ 19— జూనియర్ వరల్డ్ చదరంగం పోటీలలో ఇక్కడ విన్న ఇండియాకు చెందిన ప్రవీణ్ మహదేవ్‌థిప్సే, స్విట్జర్లాండ్ ఆటగాడు ఐటెన్‌ల మధ్య జరిగిన 12 వ రౌండ్ మ్యాచ్ "డ్రా"గా ముగిసింది.

హాకీ పోటీలో నెదర్లాండ్స్ విజయం

లింబర్గ్, పశ్చిమజర్మనీ, సెప్టెంబర్ 19- ఇక్కడ జరిగిన "ఫోర్-నేషన్ హాకీ టోర్నమెంట్" లో విన్న ఫైనల్స్‌లో 2-1 గోల్స్ తేడాతో పశ్చిమజర్మనీని ఓడించి నెదర్లాండ్స్ గెలుపొందింది

విజయవాడ—వెంకటేశ్వర ఎ.సి
వైజాగ్ — సంగీత్ ఎ.సి
గుంటూరు — రంగమహల్ & లిటిల్ కృష్ణా

అలసట చెందిన మీ అందాలకు సేదతీర్చి సాగనుకూర్చుటకు
సూర్యవర్ధనఫ్యాన్లు లేడీబోర్డర్

'మదన్! మర్యాదగా పెళ్లికి ఒప్పుకో లేకపోతే నీ బ్రతుకు బజారున పెడతాను! నీ మాయలో చిక్కుకున్న కుమిలిపోయానికి నేను సుజాతని కాను! ఆడదానితో ఆట్లాడే మగవాడిని నా వలా! వేటాడాలో తెలిసిన లతని!' 'నన్నే బ్లాక్‌మెయిల్ చేస్తున్నావా?' 'నువ్వు నేర్పిన విద్యేగా!'

చూడండి!



అన్నపూర్ణా పిక్చర్స్
ప్రేమలేఖలు
సుజాత రచించిన కథల
నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు
దర్శకుడు కె. రాఘవేంద్రరావు
సంగీతం: రమణ
SUVARNA

సెప్టెంబర్ 23 విడుదల! ఉదయం ఆటతో
10 అంతస్థుల భవనం గర్రాలు నక్కగలవా చూడండి
ధర్మేంద్ర సుజితేంద్ర మిథున్ మోహన్ దేశాయి డబుల్ సూపర్ హిట్!!
ప్రేమలాబ్ సమర్పణ
బాబా భతేజా కలర్
రచన: సలీమ్ జావేద్
రిలీజ్: డిలక్స్ పిక్చర్స్

ప్రతి ఆట హౌస్‌ఫుల్! ప్రతి కేంద్రంలో రికార్డు కలెక్షన్లు!!



గుండెలు చెదరగొట్టే యాక్షన్‌తోపాటు హృదయాలను కరిగించే సన్నివేశాలుగల భారీ వర్ణ చిత్రం!

వై.యస్.యన్. పిక్చర్స్...
కాళిదాస్
నిర్మాత: వి. యస్. నరసింహారెడ్డి
ఆంధ్రసీడెడ్: పూర్ణా రిలీజ్
కైలాంగ్‌లపాధ్యాయిలిన్
అదనపు నిర్మాత: శ్రీనివాసులు ఎయిర్ ప్రైజెస్
DWARAKA

మనిషిలో చెడును కొంత వరకు సహించవచ్చు కాని నిస్వార్థమైన అతి మంచిని భరించాలంటే ఒక్కొక్కప్పుడు ప్రాణానికే ముప్పు!
అవునో కాదో
ఈ చిత్రంలో నన్ను చూసి మారండి ప్లీజు
మీ బాబు

త్వరలో
జీవితంలో వసంతం
దర్శకత్వం: యు. యస్. వి. పాణి
నిర్మాత: బావిశెట్టి వెంకటేశ్వరరెడ్డి
ఆత్మీయులు: పోడిపి · చప్పర్తి పిక్చర్స్
వైజాగ్: శ్రీకుమార్ ఫిల్మ్స్
వైజాగ్ జిల్లా కొనుగోలు: శ్రీకుమార్ పిక్చర్స్

అక్కినేని నేడే పుట్టాడు
దేవదాసు మళ్ళీ పుట్టాడు



తారకరామ సమర్పణ శ్రీతారకరామ
TARAKARAMA

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520 010. Editor : Nanduri Ramamohana Rao.